

## క్రీడలతో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం మెరుగు

◆ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ◆ 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీల ప్రారంభం


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 7 నవంబర్ 2025 | ■ 16 పేజీలు





# గుట్కా దందా ఆగేదుందా?

- మాదకద్రవ్యాలపై నిషేధం విధించిన ప్రభుత్వం
- ఉక్కుపాదమా.. తూతూ మంత్రమా..
- మాఫీయాకు కొందమంది ఖాకీల సహకారం!
- కొత్త పంథాలో గుట్కా వ్యాపారం
- బస్సు, రైల్వే, ప్రైవేట్ ట్రాన్స్‌ఫోర్ట్ ద్వారా గుట్కా చేరవేత..
- రహస్య ప్రాంతాల్లో గోదాంలు
- ఇక్కడి నుండి వివిధ ప్రాంతాలకు బస్తాల తరలింపు
- కొరియర్‌ల ద్వారా రిటైల్ వ్యాపారులకు భారీ మొత్తంలో అందజేత
- గుట్కాకు బానిసలవుతున్న యువత

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

వాణిజ్య పన్నుల శాఖ మామూళ్ల మత్తులో జోగుతోంది. అధికారులు, సిబ్బంది తీరు వల్ల రాష్ట్ర సర్కారు ఖజానాకు భారీగా ఆదాయం గండి పడుతున్నదన్న ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. వాణిజ్య పన్నుల శాఖ ఈ అక్రమ రవాణాను చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంపై బహిరంగంగానే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు జోరుగా గుట్కా అక్రమ రవాణా జరుగుతోంది. కర్ణాటక రాష్ట్రంలోని తుమ్కూరు, బీదర్ ప్రాంతాల నుంచి ప్రతి రోజు ఒకటి లేదా రెండు లోడ్ల చొప్పున గుట్కా రవాణా జరుగుతున్నట్టు చెబుతున్నారు. ప్రధానంగా ఆదిలాబాద్, నిర్మల్ పట్టణాలకు ఈ గుట్కా సరఫరా జరుగుతున్న ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడి వ్యాపారులు ఈ దందాతో కోట్లకు ఎదిగారని, అక్రమ రవాణాను అడ్డుకునే ప్రభుత్వ శాఖల అధికారులను తమ దారిలోకి తెచ్చుకున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. దీనికి తోడు చెక్‌పోస్టులు ఎత్తివేయడంతో ఇక్కడి నుండి జన్నారం, ఉట్నూర్, ఇచ్చోడ, బోథ్, భైంసా, ముధోల్ సహా అన్ని మం డల కేంద్రాలకు, మహారాష్ట్రలోని అప్పారావ్‌పేట్, శివుని, ఇస్లాపూర్, హిమాయత్‌నగర్ తదితర ప్రాంతాలకు జోరుగా రవాణా చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

వివరాలు 13లో



దారులన్నీ అడెల్లికే..



9

### నాణ్యత పేరుతో
# తిరస్కరిస్తున్నారు

- పత్తిలో తేమ శాతం ఎక్కువ ఉన్న కొనుగోలు చేయాలి..
- వాంకిడి జాతీయ రహదారిపై రాస్తారోకో, బైఠాయింపు
- ఇరువైపులా భారీ సంఖ్యలో నిలిచిన వాహనాలు
- పోలీసులకు రైతులకు మధ్య వాగ్వాదం.. తోపులాట
- ఎమ్మార్వో హామీతో ఆందోళన విరమించిన పత్తి రైతులు

11

### ఉపాధిలో అక్రమాలకు
# పాల్పడితే చర్యలు

- సామాజిక తనఖీలో బయటపడ్డ సిబ్బంది అక్రమాలు
- ముథోల్ ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్
- రికవరీకి ఆదేశించిన డీఆర్డీవో

# ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంచాలి

■ ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ■ ఉట్నూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ

ప్రజల్లో పోలీసు పట్ల నమ్మకం పెంచే విధంగా విధుల నిర్వహణ చేపట్టాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌ను అదనపు ఎస్పీ కాజల్ సింగ్‌తో కలసి ఎస్పీ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాలను పరిశీలించారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, రికార్డులను పరిశీలించి కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి కేటాయించిన సామగ్రిని వస్తువులను వాటి నిర్వహణను పరిశీలించారు.




4



### ఏసీబీకి చిక్కిన
# సివిల్ సప్లయ్ అధికారి

- రోడ్డుపై రూ.75వేల లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత
- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ నర్సింగ రావు
- లంచం అడిగితే ఏసీబీని ఆశ్రయించాలి
- ఆదిలాబాద్ ఏసీబీ డీఎస్పీ మధు - 16లో

# అడవి పందుల బెడద.. అన్నదాతకు వ్యథ

- రాత్రి వేళల్లో చేలల్లోకి చొరబడి బీభత్సం
- పందుల దాడితో తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- ప్రభుత్వం పరిహారం అందించాలని వినతి..

**ఆసిఫాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
అన్నదాతల ను అడవి పందులు నట్టేటా ముంచుతున్నాయి. పత్తి, వరి, మొక్కజొన్న పంటలను నాశనం చేస్తుండడంతో రైతు బతుకు గాలిలో దీపంలా మారింది. గత కొన్నేళ్లుగా అడవి పందుల దాడిలో పంటలు నష్టపోయి నష్టపరిహారం అందక అవస్థలు పడుతున్నారు. అతి వృష్టి, అనావృష్టి కార ణంగా సత మతమైన అన్నదా తలు ప్రస్తుతం చేతికి వచ్చిన పంటలను కాపాడుకు నేందుకు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఆరుగాలం కష్టించి పండించిన పంటలు చేతి కంది అమ్ముకునే దాకా రైతులకు ఇబ్బందులే. ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలు, చీడపీడలతో పంటల దిగు బడు లపై ప్రభావం చూపుతుండగా, పంటలు చేతికొచ్చే సమ యంలో అధిక వర్షాలు కురవడంతో ఆపసోపాలు పడుతున్న అన్నదాతకు అడవి పందుల రూపంలో మరో ఎదురు దెబ్బ ఎదురవుతోంది. రైతులు సాగు చేసిన పత్తి, కంది, వరి పంటలకు అవి చేస్తున్న నష్టం అంతా ఇంతా కాదు. సాగు చేసిన పంటలను రక్షించు కునేందుకు రైతులు ఎన్నో పాట్లు పడుతున్నారు. ఆరుగాలం శ్రమించి కోటి ఆశలతో సాగుకు శ్రీకారం చుట్టిన రైతన్నలకు అడవి పందుల రూపంలో బెడ ద తప్పడం లేదు. ముఖ్యంగా సిర్పూర్ నియోజకవర్గం లోని బెజ్జూరు, చింతలమానేపల్లి, పెంచికలపేట, సిర్పూర్(టి) మండలాల్లోనే పందుల బెడద ఎక్కువగా ఉంది. రైతులు సాగు చేసిన పత్తి పంటలను పూర్తిగా ద్వంసం చేస్తున్నాయి. ప్రస్తుతం పత్తి కాత, పూత కాలం కావడంతో పంట చేలల్లో అడవి పందులు గుంపులుగా వెళ్లి పంటలను నాశనం చేస్తు న్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా వ్యాప్తం గా 3.50లక్షల ఎకరాల్లో పత్తి, 56వేల ఎకరాల్లో వరి, మరో ఇరవై ఎకరాల్లో ఇతర పంటలు సాగవుతున్నాయి.

### పంటలకు రక్షణ ఎలా..

పంటల సాగుకు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వ్యవ సాయం చేస్తున్నా ప్రకృతి వైపరిత్యాల కారణంగా పంటల దిగుబడి రాక అప్పుల్లో మునుగుతుండగా మరోవైపు అడవి పందుల బెడదతో ఉన్న పంట కాస్తా చేతికి రాకుండా పోతుండడంతో అప్పులే మిగులు తున్నాయని వాపోతున్నా రు. పత్తి కాయలు, పూతను పందులు పూర్తిగా తిని ద్వంసం చేస్తుండటంతో కాత సమయంలోనే పంటలకు నష్టం సంభ విస్తుండటంతో సాగు కోసం పెట్టిన ఖర్చులు కూడా రాని పరిస్థితులు ఉన్నాయని రైతులు ఆవేదన చెందుతు న్నారు. ఇప్పటికే పంటలను రక్షించుకునేందుకు చేల చుట్టూ చీర లతో రక్షణ వలయం ఏర్పాటు చేస్తున్నారు. కానీ వాటి నుం చి పంటలను రక్షించుకోలేకపోతున్నామని ఆవేదన చెందుతు న్నారు. ఈ సమస్య ఎక్కువగా అటవీ సమీప ప్రాంత చేలల్లో అడవి పందుల బెడదతో పంటలకు నష్టం జరుగుతోంది.

### అటవీ ప్రాంత గ్రామాల్లో..

జిల్లాలోని అటవీ ప్రాంత గ్రామాల పంట చేలల్లో అ డవి పందుల కారణంగా ఏటా పంటలకు నష్టం జరు గుతున్నా అటవీ శాఖ ఎలాంటి సాయం అందించడం లేదు. గత దశాబ్ద కాలంగా ఈ సమస్య అధికంగా ఉంది. అయితే అడవి పందుల బెడద కారణంగా పంటలకు నష్టం జరుగు తున్నా నష్టపరిహారం మాత్రం ఏమాత్రం అందడం లేదు. అడవి పందుల నుంచి పంటలను రక్షించుకునేందుకు రైతు లు రాత్రి, పగలు తేడా లేకుండా పంట చేలల్లోనే కాపలా ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయని చెబుతున్నారు. ఒక్కోసారి పందులు గుంపులుగా వచ్చిన సమయంలో దాడి చేస్తాయనే భయంతో ఏం చేయలేకపోతున్నామని తెలుపుతు న్నారు. గత ప్రభుత్వ హయాంలో పంటలను ధ్వంసం చేస్తున్న అడవి పందులను చంపేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. కానీ షరతులు ఉండడంతో వాటిని అటవీ శాఖ కూడా ఏం చేయలేకపోతోంది. ఇప్పటికే పలు గ్రామాల్లో వందలాది ఎకరాల్లో పత్తి, వరి పంటలను పూర్తిగా ధ్వంసం కావడంతో కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చేలా లేవని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నో ఏళ్లుగా పంటలకు నష్టం సంభవిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. జిల్లాలో ఏటా వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లుతున్నా ప్రభుత్వం 10శా తం రైతులకు కూడా సరిగా పరిహారం అందించడం లేదని రైతులు వాపోతున్నారు. పంట నష్టం జరిగిన మూడు రోజుల్లోపు స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. సంబంధిత వ్యవస య అధికారులకు సమాచారం ఇవ్వాలి. సర్వే చేసిన తర్వాత ఎంతమేరకు నష్టం వాటిల్లిం దో పంచనామా నిర్వహించి వివరాలు నమోదు చేసుకుంటారు. నష్టాన్ని బట్టి పరిహారం అందజేస్తారు. కొన్నేళ్లుగా దరఖాస్తులకే పరిమితమైనా పంట నష్ట పరిహారం అందడం లేదు. అధికారులు పంటలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




# కవ్వాల్ టైగర్ జోన్‌లో కలప రవాణాపై పకడ్బందీ నిఘా



## జన్నారం ఎఫ్‌డీవో రామ్మోహన్

**జన్నారం, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
కవ్వాల్ టైగర్ జోన్‌లో కలప అక్రమ రవాణాపై పకడ్బందీ నిఘా ఏర్పాటు చేస్తున్నామని జన్నారం ఎఫ్‌డీవో రామ్మోహన్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. జన్నారం ఆటో డివిజన్ పరిధిలోని తలపేట రేంజ్ పరిధిలో వస్తున్న తపాలాపూర్ చెక్‌పోస్టు, ఇందన్‌పెల్లి రేంజ్ పరిధిలోకి వస్తున్న కలమడుగు చెక్‌పోస్టు, ఇందన్‌పల్లి చెక్‌పోస్టుల వద్ద పకడ్బందీ నిఘా ఏర్పాటు చేసు _న్నామన్నారు. ప్రతీ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామ న్నారు. గ్రామాల్లో అక్రమ కలప రవాణా చేస్తున్న వారిపై నిఘా ఉంచామని, వారి వివరాలన్నీ సేకరిస్తున్నామన్నారు. అక్రమంగా కలప రవాణా చేస్తున్న వారికి అటవీశాఖ అధి కారులు సహకరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని విధు లనుంచి తొలగిస్తామని హెచ్చరించారు. అటవీశాఖ అధికా రులు అటవీ నిబంధనలకు లోబడి తమ విధులను నిర్వహిం చాలన్నారు. అక్రమార్కులతో చేతులు కలిపి అడవి విధ్వంసా నికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నామన్నా రు. అక్రమంగా కలప రవాణా చేసిన చెట్లను నరికిన నిలువ ఉంచిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నామ న్నారు. కవ్వాల్ టైగర్ జోన్ అడవులలో నుంచి వాగులో నుంచి ఇసుక తీయటం కూడా నేరమన్నారు. అలాంటి వారి పై కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**నార్నూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
పత్తి అమ్మకంలో రైతులు దళారులను నమ్మవద్దని మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం సూచించారు. సీసీఐ ద్వారా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని అయన ప్రారంభించారు. పత్తి క్వింటాలుకు ప్రభుత్వం 8100 రూపాయలు మద్దతు ధర కల్పిస్తుందన్నారు. పత్తిలో 12 శాతం తేమ మించ కుండా చూడాలని సూచించారు. రైతులు అమ్మకానికి ముందు మొబైల్ లో కాపాస్ కిసాన్ యాప్ డౌన్లోడ్ చేసుకొని స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోయం మారుతీ, సర్పం చుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్, సహకార సంఘం ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, డైరెక్టర్ కాంతారావ్, రెడ్డీ నాయక్, ఏఎంసీ డైరెక్టర్ కైలాష్, బ్రీజులాల్, పుష్కర్, దళిత రత్న కోర్రల మహేందర్, మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్, సెంటర్ ఇంచార్జ నరేష్,గుంజ చిన్నయ, మోహన్, రైతులు పాల్గొన్నారు.

# 7న సోయా కొనుగోళ్లు బంద్

**భీంపూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
భీంపూర్ మండల కేంద్రంలో ఈనెల 7న సోయా కొ నుగోళ్లు నిలిపివేసినట్లు సెంటర్ ఇంచార్జీ కేశవ్ గురు వారం తెలిపారు. సోయా నిల్వలు అధికంగా ఉన్నందు న కొనుగోలు నిలిపివేయడం జరిగిందన్నారు. ఇవాళ తర్వాత కొనుగోలు తేదీని ఒకరోజు ముందుగానే తెలియజేస్తామని పేర్కొన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని అధికారులు కోరారు.



# తొలి రోజే తేమ లొల్లి

## పత్తి కొనుగోలుకు సీసీఐ నిరాకరణ

**వాంకిడి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
తేమ పేరుతో సీసీఐ కొర్రీలు పెడుతూ పత్తి కొనుగోలు చేయడం లేదని నిరసిస్తూ గురువారం వాంకిడి ఆర్టీఏ చెక్ పోస్ట్ వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి రైతులు రాస్తా రోకో నిర్వహించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పత్తి తడిసిందని.. దీంతో 15 నుంచి 20 శాతం తేమ ఉన్నా సీసీఐ పత్తి కొనుగోలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు. లేకుంటే తాము తీవ్ర నష్టపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ధర్నా విరమించాలని రైతులను కోరగా కలెక్టర్ వచ్చి పత్తి కొనుగోలుకు తమకు హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని తేల్చిచెప్పారు. ఇదే క్రమంలో పోలీస్ రైతుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దమ్ముంటే



తమను అరెస్టు చేయాలని ఓ రైతు పోలీసులకు సవాల్ చేశా డు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తర్వాత స్థానిక రైతులు నచ్చజెప్పడంతో గొడవ సద్దుమణి గింది. రైతుల ధర్నాతో వాహనాల రాకపోకలు నిలిచిపోయి. నేషనల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఎట్టకేలకు కిలో మీటర్ల మేరకు వాహనాలు నిలిచిపోయాయి. ఆ తరు వాత పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

# రక్తదాన శిబిరం

**మంచిర్యాల, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గురు వారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీ బాయి పుట్టి నరోజు సందర్భంగా పట్టణంలోని కాలేజ్ రోడ్డు, లక్ష్మీన గర్ బ్రాంచీల ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవింద్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ అయూబ్, సంజీవ్, జోనల్ పీటీ రాజేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ నేస్తానికి ఆపన్న హస్తం..

**జన్నారం, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
మండలంలోని బాదంపల్లి గ్రామానికి చెందిన గురిజాల సుమతికి తన తోటి పదవ తరగతి బాల్య మిత్రులు గురువారం ఆపన్న హస్తాన్ని అందించారు. ఆమె భర్త వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. సుమతికి ఆరవ తరగతి చదువుతున్న ఒక కూతురు ఉంది. ఆపత్కాలంలో ఉన్న ఆత్మీయ నేస్తాన్ని పరామర్శించి, ఆర్థిక సాయంతో చేయూతనిచ్చారు. స్నేహితులందరూ ఏర్పాటు చేసుకున్న 'వసుదైక కుటుంబం ఎస్ఎస్సి 2005 జేవిఎన్ఆర్ఏం జెడ్పిఎస్ఎస్ ద్వారక సేవా ట్రస్ట్' ద్వారా రూ.40 వేలు బుధవారం అందజేశారు. కు టుంబ ఆపద సమయంలో భరోసానిచ్చిన బాల్యమిత్రులను గ్రామస్తులతోపాటు పలువురు అభినందించారు.





## బ్రిడ్జిపై గుంతలను పూడ్చిన వాకర్స్

**బోథ్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
సోనాల నుంచి బజార్‌హత్నూర్ వెళ్లే మార్గంలో భీమన్న దేవుడు బ్రిడ్జి వద్ద ప్రమాదకరంగా గుంతలు ఉండడంతో గురువారం ఉదయం సోనాల వాకర్స్ గుంతలను పూడ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై ప్రమాదకరంగా గుంతలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బందిగా మారడంతో గుంతలను పూడ్చి వేశామన్నారు. రాత్రి వేళల్లో వాహనదారులకు గుంతలు కనపడక ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి. రోడ్డు భద్రత మనందరి బాధ్యతగా భావించి ఈ గుంతలు పూడ్చాలని ఆలోచన రావడంతో వెంటనే అందరూ కలిసి గుంతలను పూడ్చడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని వాకర్స్ సభ్యులు ఆనందం వ్యక్తపరిచారు.

## పిల్లల్ని కాలేజీకి పంపాలి



**నార్నూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
తల్లిదండ్రులే పిల్లల్ని బాధ్యతగా కాలేజీకి పంపాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బాలాజీ కాంబ్లె అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బందితో కలిసి గురువారం మండలంలోని షేకు గూడ, ఖంపూర్, గుండాల గ్రామాలను సందర్శించి పోషకులతో మాట్లాడారు. విద్యార్థులు కళాశాలకు రాకపోతే హాజరు షాతం తగ్గుతుందని సూచించారు. ప్రభుత్వ కాలేజీల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. క్రమం తప్పకుండ విద్యార్థులను కళాశాలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. వారితో పాటు అధ్యాపకులు అజయ్ కుమార్, లింగంపల్లి సుజాత, వెంకట రమణ, నరేష్ పాల్గొన్నారు.

## అండర్-19 ఆర్చరీ జాతీయ పోటీలకు ఖానాపూర్ విద్యార్థి

**ఖానాపూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ఆర్చరీ పోటీల్లో నిర్మల్ జిల్లా ఖానాపూర్ విద్యార్థులు తమ సత్తా చాటి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న అందే నితిన్ అనే విద్యార్థి ఇటీవల తెలంగాణ మహబూబాబాద్‌లో జరిగిన అండర్ 19 విభాగంలో ఆర్చరీ పోటీలలో విజయం సాధించి కాంస్య పథకం సాధించినట్లు ఆర్చరీ సంఘం జిల్లా సెక్రటరీ భూక్య రమేష్, జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ రవీందర్ గౌడ్, కోచ్ బొంతు అంబేద్కర్ కుమార్ లు తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ అంబేద్కర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కష్టానికి ఫలితం అందే నితిన్ రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలలో సత్తా చాటి, జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం హర్షనీయ మన్నారు. డిసెంబర్ రెండవ వారంలో మణిపూర్‌లోని షిల్లాంగ్‌లో జరిగే జాతీయస్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొననున్నాడని కోచ్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక క్రీడాకారులు విద్యార్థిని, కోచ్‌ను అభినందించారు.



# రైతులకు కోసం పోరాడితే అక్రమ కేసులా..?

## మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
పత్తి రైతులకు న్యాయం జరగాలన్న డిమాండ్‌తో శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తే తనపై,పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం దారుణమని మాజీమంత్రి,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీ ఇంటి వద్ద శాంతియుత నిరసన తెలిపేందుకు ప్రయత్నించామని,అయినప్పటికీ పోలీసులు తమను అరెస్టు చేసి.. కేసులు నమోదు చేశారన్నారు.సీసీఐ విధించిన తేమ నిబంధనలు, ఏడు క్వింటాళ్ల పరిమితి విధించడంతో పత్తి రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారన్నారు. రైతాంగానికి అండగా ఉండాల్సిన స్థానిక ఎంపీ,ఎమ్మెల్యేలు కనీసం పట్టించుకోవడం లేదని,ఈ విషయంపై అనేక మార్లు అధికారులను కలిసి విన్నవించినా ఫలితం లేకపోవడంతోనే ఎంపీ ఇంటి వద్ద శాంతియుత నిరసన చేపట్టేందుకు నిర్ణయించామని అన్నారు. ఇదే సమయంలో పోలీసులు తమను బలవంతంగా తీసుకెళ్లారని, తోపులాటలో పలువురు కార్యకర్తలు గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు భరోసా కల్పించాల్సిన స్థానిక ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించడం సరికాదన్నారు.ఇప్పటికైనా సీసీఐ నిబంధనలు సడలిస్తేనే రైతులకు మేలు జరుగుతుందన్నారు. రైతాంగానికి న్యాయం జరిగేంత వరకు వారికి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో నాయకులు నారాయణ, అజయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి పోటీలకు విద్యార్థుల ప్రతిభ

**నిర్మల్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
హనుమకొండలో నిర్వహించిన అండర్ 14, 17, 19 బాలబాలికల రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. బాలికల్లో శ్రుతి శ్రీలత ఆకృతి రుద్రాక్ష రక్షిత వర్షిత కేశవి పావని బాలురు ఆదిత్య అఖిల్ సాయి హృతిక్ రాజ్ వర్షిత్ ప్రేమ్ రక్షిత్ లను జిల్లా విద్యా శాఖ అధికారి భోజన్న, సెక్రెటరీ రవి, కోచ్‌లు అభినందించారు.




## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి





### ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు

**లోకేశ్వరం, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్ వంటి సైబన్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని నిర్మల్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు లోకేశ్వరం పోలీసులు గురువారం లోకేశ్వరం మండలంలోని కిష్టాపూర్ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ వారియర్ రాజేశ్వర్, హెడ్ కానిస్టేబుల్ రామారావు మాట్లాడుతూ... సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశ చూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. పోలీస్ శాఖకు బ్యాంకు ఖాతాల వివరాలు అవసరం లేదని తెలిపారు.మీకు పదేపదే ఫోన్ చేసి విసిగిస్తే మీకు అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేయాలని సూచించారు. మొబైల్ ఫోన్‌కు గుర్తు తెలియని నంబర్ల నుంచి ఫోన్ చేసి బ్యాంకు రుణాలు ఇప్పిస్తామని చెబితే నమ్మి మోసపోవద్దు అని చెప్పారు. గ్రామాల్లో గంజాయి సాగుకు పాల్పడినా, రవాణా చేసినా ప్రభుత్వ సంక్షేమ పథకాలు రద్దవుతాయన్నారు. మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు.మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో సాయి ప్రశాంత్, సేఫదార్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## 7న వందేమాతర గేయం సామూహిక గీతాలాపన

### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య



**మంచిర్యాల, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గేయ రచన చేసి 150 సంవత్సరాలు పూర్తయిందని, ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ స్థానిక సంస్థల, ఎయిడెడ్ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమ సంబంధిత ఫోటోలు, వివరాలతో అదే రోజు సాయంత్రం ప్రభుత్వానికి సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



## నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**జన్నారం, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు మంచి విద్యను అందించాలని, మంచిర్యాల జిల్లా ఏసిఎంఓ లక్ష్మయ్య స్కూల్ కాంప్లెక్స్ ఎస్ ఎస్ సి ఆర్ పి రఘునాథ్ అన్నారు. గురువారం జన్నారం మండలంలోని టీడబ్ల్యూ పిఎస్ సోనాపూర్ తండా, కోలాంగుడ, గర్ల్స్ ఆశ్రమ స్కూల్స్ కావాలి, పాఠశాలలను జెన్ జ్యోతి గౌరవ దివాస్ అచీవ్మెంట్ ఆక్టివిటీస్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలను సందర్శించారు. ఆయా పాఠశాలల్లో మొక్కలు నాటారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందించే నాణ్యమైన మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. మంచి విద్యను అందించాలని కోరారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పాఠశాలలకు వచ్చే ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

**లక్షెట్టిపేట, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై ఎస్సై గోపతి సురేష్ అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు లావాదేవీలు గాని ఇతర పర్సనల్ వివరాలు అడిగితే చెప్పకూడదన్నారు. మనకు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఏదైనా ఓటిపి వచ్చింది చెప్పమన్న ఎట్టి పరిస్థితుల్లో చెప్పకూడదన్నారు. మనకు ఏదైనా ఉంటే నేరుగా బ్యాంకుకు వెళ్లి వాటిని సరిచూసు కోవాలని.. బ్యాంకు వాళ్లు ఎవరు కూడా ఫోన్ మన అకౌంట్ సమాచారాలు అడగరని తెలిపారు. నిత్యం జరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మణ్ రావు విద్యార్థులు పోలీసులు పాల్గొన్నారు.






## ప్రజల్లో పోలీసుల పట్ల నమ్మకం కలిగేలా

# ప్రతీ ఒక్కరు విధులు నిర్వర్తించాలి

### ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**ఉట్నూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)** ప్రజల్లో పోలీసు పట్ల నమ్మకం పెంచే విధంగా విధుల నిర్వహణ చేపట్టాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం ఉట్నూర్ పోలీస్ స్టేషన్ ను అదనపు ఎస్పీ కాజల్ సింగ్‌తో కలసి ఎస్పీ తనిఖీ చేశారు. ఎస్పీ రాకతో పోలీసులు స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాలను పరిశీలించారు. ప్రజల ఫిర్యాదులు స్వీకరణ, రికార్డుల పరిశీలించారు. కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్స్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కి కేటాయించిన పోలీసు సామాగ్రిని వస్తువులను వాటి నిర్వహణను పరిశీలించారు. అంతకుముందు స్టేషన్ ఆవరణలో సిబ్బందికి మాబ్ ఆపరేషన్ డ్రిల్‌పై తగు సూచనలు జారీ చేశారు. ఆవరణను పరిశీలించి పరిశుభ్రతను కలిగి ఉండాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారుల పట్ల బాధ్యతగా వ్యవహరించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఎస్పీ అన్నారు. పోలీసుల గౌరవం పెంచేలా విధుల నిర్వహణ చేపట్టాలని, శారీరక దృఢత్వం శారీరక వ్యాయామం ఆరోగ్యానికి కీలకమన్నారు. పిటిషన్ ఎంక్వయిరీ సంబంధిత విపిఓ ద్వారా నిర్వహించాలని, విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధానాన్ని సక్రమంగా అమలు చేస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారమైన క్షణాల వ్యవధిలో పోలీసులకు సమాచారం అందించేలా నిఘా వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కేసుల దర్యాప్తు, కోర్టుల నందు పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు, సమన్లు, వారెంట్లు పెండింగ్‌లో ఉన్న వాటిని సరైన సమయంలో పూర్తి చేయాలని, రాత్రి సమయాలలో గస్తీ నిర్వహిస్తూ ఆర్థిక నేరాలను అరికట్టే విధంగా విధుల నిర్వహణ చేపట్టాలన్నారు. రాత్రి సమయాలలో ఫింగర్ ప్రింట్ యంత్రం ద్వారా తనిఖీ నిర్వహిస్తూ అనుమానస్పద వ్యక్తుల వేలిముద్రలను సేకరించాలని సూచించారు. ఆర్థిక నేరాలు జరిగిన కేసులలో దర్యాప్తు పూర్తి దొంగలను పట్టుకొని, కేసుల నందు రికవరీ చేసి బాధితులకు సరైన న్యాయం చేపట్టాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, గుడుంబా, గ్యాంబ్లింగ్ లాంటివి నిర్వహించకుండా అరికట్టాలని సూచించారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు సమాచారాన్ని తెలుసుకుంటూ, ప్రజారక్షణలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఎస్పీ వెంట ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్, ఉట్నూర్ సీఐ, ఎస్సై మడావి ప్రసాద్, ఎస్సై కె.ప్రవీణ్ కుమార్ ఉన్నారు.



## ఘనంగా పోచమ్మ బోనాలు

**మందమర్రి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)** మండలంలోని అందుగుల పేట గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పోచమ్మ తల్లి నూతన ఆలయం ప్రారంభించిన సందర్భంగా విగ్రహ నూతన ప్రతిష్టాపన ఉత్సవాలు గత ఐదు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు.దీనిలో భాగంగా చివరి రోజు గురువారం గ్రామస్తులంతా తమ ఇండ్ల నుండి బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నియమ నిష్ఠలతో బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కదారి జీవన్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ తల్లిని కోరుతూ గత ఐదు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించ డం జరిగిందన్నారు. చివరి రోజు గ్రామస్తుల సహకారంతో బోనాల జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వ హించామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కొండపర్తి సందీప్, రామ్మూర్తి, శ్రీనివాస్, మల్లేష్, గ్రామ పెద్దలు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**సారంగాపూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)** అడెల్లి మహాపోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. సారంగాపూర్ మండలంలోని శ్రీ మహాపోచమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపన వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం నిత్యవిధి, చండి హోమం, మూలమంత్ర హోమం ప్రతిష్టాంగ హోమాలు, సామూహిక కుంకుమార్చన జరిపారు. డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు, నిర్మల్ ఏఎంసీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,వివిధ మండల పార్టీ అధ్యక్షులు, వివిధ దేవాలయాల చైర్మన్ లు, ధర్మకర్తలు, మాజీ ఏఎంసీ చైర్మన్‌లు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లు, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.





## కాశీ, అయోధ్యకు ఆర్టీసీ బస్సు

**నిర్మల్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)** ఆర్టీసీ నిర్మల్ డిపో ద్వారా గురువారం ప్రయాగ్ రాజ్, అయోధ్య, కాశీ యాత్ర బస్సు సర్వీసులు నిర్మల్ డిఎఫ్ పండరీ ప్రారంభించారు. అయోధ్య, కాశీకి నిర్మల్ డిపో నుండి వెళ్లడం ఇది రెండవ బస్సు. అయోధ్య వెళ్లే భక్తులు ఆదరించడం వల్ల రెండవ బస్సు నడపడం జరిగిందని ఇంకా చాలామంది భక్తులు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారని మరొక బస్సు నడపడానికి తేదీ నిర్ణహిస్తామని డిపో మేనేజర్ కే పండరి తెలిపారు. అలాగే రేపు అరుణాచలం, తిరుపతి బస్సు వెళుతుందని ఆయన తెలిపారు. నిర్మల్ డిపో నుండి వివిధ దేవాలయాలకు యాత్రలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని ప్రయాణికులు ఆదరించాలని ఆయన కోరారు. త్వరలో పండరి పూర్, తుల్జాపూర్, కొలహాపూర్, భద్రాచలం, సింహచలం, అన్నవరం రామేశ్వరం, శ్రీరంగం, కంచీపురం, అరు ణాచలం, శబరిమలై నడపనున్నట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసీని ఆధారించాలని ఆయన కోరారు.

## చిన్న నీటి పారుదల గణాంక ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి



### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)** చిన్న నీటిపారుదల గణాంక వివరాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో, 7వ చిన్న నీటి పారుదల గణాంక నిర్వహణ పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిన్న నీటిపారుదల కింద వచ్చే సహజ, మానవ నిర్మిత బోర్లు, బావులు, చెరువులు, కుంటలు, కాలువలు, తదితర వివరాలన్నింటినీ పకడ్బందీగా సేకరించాలని అన్నారు. ఈ సర్వే నిర్వహణ కొరకు గ్రామీణ స్థాయిలో జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులను ఎన్యుమరేటర్లుగా నియమించాలని అన్నారు. వివరాల నమోదుకు సంబంధించి నిర్దేశించిన అప్లికేషన్ గురించి సర్వే అధికారులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించాలని వివరించారు. చిన్న నీటిపారుదలకు సంబంధించిన వివరాలన్నింటిని ఖచ్చితత్వంతో నమోదు చేయాలని అన్నారు. ఈ వివరాలు ప్రభుత్వాలకు పాలసీలు రూపొందించడంలో తోడ్పడతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా ప్రణాళిక అధికారి జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నిర్ధేశించిన ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి

**సోన్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)** విద్యార్థులు నిర్దేశించిన లక్ష్యాలను సాధించుకునేందుకు ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న అన్నారు. గురువారం సోన్ మండలం పాక్ పట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల పరిసరాలను, తరగతి గదులను, వంటగదిని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గిరిజనులకు సేవలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయం

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే..

**ఆసిఫాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)** జిల్లాలోని మారుమూల ప్రాంతాల గిరిజనులకు సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం ఆసిఫాబాద్ మండలం మాలన్‌గొంది గ్రామంలో నెస్టిల్ స్వచ్ఛంద సంస్థ వరద ప్రభావిత గ్రామాలలో 14 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ కొరకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఆర్డిఓ లోకేశ్వర్ రావు, నెస్టిల్ ఇండియా లిమిటెడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలలో బాధితులకు సహాయం అందించేందుకు నెస్టిల్ ఇండియా లిమిటెడ్ స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. వరద ప్రభావిత గ్రామాల్లో నిరాశ్రయులకు 14 రకాల నిత్యావసర సరుకులు అందించారని, మారుమూల గిరిజన గ్రామాలలో కూడా ముందుకు వచ్చి సరుకులు అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మంచి పోషక విలువలతో కూడిన సరుకులు అందిస్తున్నారని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అంతకుముందు గ్రామస్తులు అధికారులకు గుస్సాడీ నృత్యంతో సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, నెస్టిల్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు, గ్రామస్తులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఏరియా వర్క్ షాప్ నుంచి కార్మికుల బదిలీలు రద్దు చేయాలి

**తాండూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి ఏరియా వర్క్ షాప్‌లో పని చేస్తున్న టెక్నీషియన్లను ఖైరిగూడ ఓపెన్ కాస్ట్‌కు డిప్యూటేషన్‌పై పంపడాన్ని రద్దు చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మల్రాజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం టీబీజీకేఎస్ నాయకులతో కలసి ఆయన ఏరియా వర్క్ షాప్‌ను సందర్శించి కార్మికులతో మాట్లాడారు. అనంతరం ఏరియా వర్క్ షాప్ డీవైజీయం జ్ఞానేశ్వర్‌ను కలిసి ఏరియా వర్క్ షాప్ నుంచి బదిలీ చేసిన టెక్నీషియన్ల బదిలీలు రద్దు చేయాలని కోరారు. ఏరియా వర్క్ షాప్ ను బలోపేతం చేయడం కోసం జనరల్ మేనేజర్‌తో మాట్లాడి టెక్నీషియన్లను పోస్టింగ్



చేయించాలని సూచించారు. ఎలక్ట్రీషన్, ఫిట్టర్ల కొరత ఉన్నదని ఎంవీ డ్రైవర్‌ను కూడా ఇంకొకరిని పోస్టింగ్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా డీవైజీఎం స్పందిస్తూ జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు శ్రీనివాసరావు తెలిపారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు సంఘంగా ఉన్న 15 సంవత్సరాల కాలంలో ఏనాడు కూడా ఏరియా వర్క్ షాప్ నుంచి కార్మికులను తీసివేయలేదని వర్క్ షాప్‌కు ఎలాంటి సమస్య వచ్చిన ముందుండి పోరాటం చేసి ఆపామని గుర్తు చేశారు. ప్రస్తుతమున్న గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ కార్మికులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సెక్రటరీ ఓరం కిరణ్, వర్క్ షాపు ఫిట్ కార్యదర్శి శ్రీనివాస్, ఏరియా స్టోర్ పిట్ కార్యదర్శి గణపతి, కమిటీ సభ్యులు వైకుంఠం, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.



## సభ్యత్వం ఉన్న వారికి
# యూనియన్ అండ
### పీఆర్టీటీయూ నిర్మల్ జిల్లా అధ్యక్షులు నరేంద్రబాబు

**లోకేశ్వరం, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
పీఆర్టీటీయూ యూనియన్‌లో సభ్యత్వం ఉన్న ప్రతి సభ్యునికి యూనియన్ అండగా ఉంటుందని పీఆర్టీటీయూ టీఎస్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు టి. నరేంద్రబాబు అన్నారు. ఇటీవల అకాల మరణం పొందిన పిప్రి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నారాయణ భార్య చంద్రకళ, కుమారులకు గురువారం యూనియన్ తరపున సంఘ నాయకులతో కలిసి లక్ష రూపాయల ఆర్థిక చేయూతను అందించి కుటుంబానికి బాసటగా నిలిచారు.ప్రభుత్వపరంగా లభించే అన్ని సదుపాయాలు కల్పించేందుకు యూనియన్ తరపున కృషి చేస్తామని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.భవిష్యత్తులో కూడా కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని అధైర్య పడకుండా ఉండాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు బి.వి. రమణారావు, రాజేందర్, రాజా రామ్, సురేష్ రావు, భర్ల చిన్నయ్య, అశోక్ రెడ్డి,నర్సింగ్ రావు, వెంకట రమణ, మురళీధర్, ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల బలోపేతానికి
# దాతలు ముందుకు రావాలి



**గుడిహత్నూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
గుడిహత్నూర్ మండలంలోని దంపూరు ప్రాథమిక పాఠశాలలో సామాజిక కార్యకర్త ఆడే జైపాల్ విద్యార్థులకు గురువారం స్వెటర్లను పంపిణీ చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు పాఠశాల సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం గొప్ప విషయమని ప్రధానోపాధ్యాయుడు అంబారావు అన్నారు.

## డిప్యూటీ కలెక్టర్‌ను
# సన్మానించిన అక్షయ్

**జన్నారం, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ఇటీవల గ్రూప్-1 నియామకాల ద్వారా డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగానికి ఎంపికై మంచిర్యాల జిల్లా కేటాయించబడి విధుల్లో చేరిన జిల్లా డిప్యూటీ కలెక్టర్ (ట్రెయినీ) విలాయత్ అలీని జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు మేకల అక్షయ్ కుమార్ గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. డిప్యూటీ కలెక్టర్ ని కలిసిన వారిలో చింతగూడ గ్రామవాసి కుంద నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్వాసితులకు దుకాణాలు నిర్మించి ఇవ్వాలి

**బెల్లంపల్లి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
రోడ్డు విస్తరణలో ఉపాధి కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని సీపీఐ బెల్లంపల్లి పట్టణ సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ వినతిపత్రం అందచేశారు. బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ నుండి కూరగాయల మార్కెట్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం వ్యాపారులు జీవనోపాధిని కోల్పోయారని సీపీఐ పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి వాపోయారు. పట్టణ అభివృద్ధి పనులకు భారత పార్టీ బెల్లంపల్లి పట్టణ సమితి ఆహ్వానిస్తుందనీ, ఈ రోడ్డు విస్తరణలో వ్యాపారులు, చిరు వ్యాపారులు జీవనోపాధి కోసం దుకాణాలు నిర్మించి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. దుకాణాలు కోల్పోయి ఆర్థికంగా నష్టపోయాన్నారు. అందుకే మున్సిపల్ అధికారులే వ్యాపార సముదాయాలను నిర్మించి అందించాలన్నారు. గతంలో కూడా రోడ్డు విస్తరణలో ఉపాధి కోల్పోయిన వారి పరిస్థితి దయనీయమైందనీ ప్రస్తుతం ఉపాధి కోల్పోయిన వారందరి సమాచా రాన్ని సేకరించి పారదర్శకంగా



ఎటువంటి అవినీతికి చోటు లేకుండా వారు ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వమే దుకాణాల షెడ్లను నిర్మించి ఇవ్వాలి పునరుద్ఘాటించారు. అదేవిధందా పట్టణంలో ఫార్కింగ్ సమస్యను పరిష్కరించాల కోరారు. వాహనాల కోసం పార్కింగ్ స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, పట్టణ సహాయ కార్యదర్శి అంబేద్కర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజేష్, జిల్లా సమితి సభ్యులు రాజం, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు సోనీ పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గత సెప్టెంబర్, అక్టోబర్ నెలల వేతనాలు, 7 నెలల పీఆర్ ఏరియర్స్ తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలలుగా వేతనాలు రాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ ఉద్యోగులలాగా వీరికి కూడా ప్రతి నెల 1వ తేదీనే వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ నెల 17న హైదరాబాద్‌లోని ఎన్‌హెచ్ఎం కమిషనర్ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్, ఉపాధ్యక్షుడు ఆత్మకూరు చిరంజీవి, కోశాధికారి నగేష్, సహాయ కార్యదర్శి రాందాస్, ఎన్ఎచ్ఎం సిబ్బంది శ్రీదేవి, ప్రకాష్, శ్రీకాంత్, విజయసాగర్, భవాని, సమత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు
# ఎంపికైన విద్యార్థులు

**ఆసిఫాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థులు డోంగ్రి ఇషాంత్, నాగోసే మహేష్, జాడి సంజయ్, మౌల్కర్ మహేష్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరపున ఎస్‌జిఎఫ్ అండర్-17 హ్యాండ్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలు ఈ నెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు మహబూబ్‌నగర్ జిల్లా కోస్గి, నారాయణపేట్లో జరగనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జూలూరి యాదగిరి తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను జిల్లా విద్యాధికారి దీపక్ తివారి, పాఠశాల క్రీడల సమాఖ్య కార్యదర్శి బి. వెంకటేశ్, వైస్ ప్రిన్సిపాల్ అబ్దుల్ రహీం, పీడీ కోట యాదగిరి, పీఈటీ ఎస్. ప్రసాద్, అధ్యాపక బృందం అభినందించారు.



# సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ధర్నా




**మందమర్రి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సింగరేణి వ్యాప్త ఆందోళనలో భాగంగా గురువారం ఏరియాలోని అన్ని గనులు డిపార్ట్ మెంట్లపై ఏఐటియుసి నాయకులు ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షులు భీమనాధుని సుదర్శన్ లు మాట్లాడారు. మెడికల్ బోర్డు నిర్వహణలో కాలయాపన జరిగిందని వెంటనే బోర్డు ఏర్పాటు చేసి పాత పద్ధతిలో ఇన్వాల్యుడేషన్ చేయాలని, మెడికల్ ఫిట్ అయి ఉద్యోగం కొరకు ఎదురుచూస్తున్న డిపెండెంట్‌లకు నియామక పత్రాలు వెంటనే అందజేయా లని వారు డిమాండ్ చేశారు. కార్మికుల స్వంత ఇంటి సాకారం అమలు చేయాలని, పెర్క్స్ పై విధిస్తున్న ఐటీని కోల్ ఇండియా మాదిరిగా యాజమాన్యం భరించాలని, మారు పేర్లతో ఉద్యోగాలు చేస్తున్న వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని, అకారణంగా డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ నిరాకరించిన ఉద్యోగుల పిల్లలను ఉద్యోగానికి అనుమతించాలని కోరారు. డిస్మిస్డ్ ఉద్యోగులకు మళ్లీ ఒక అవకాశం కల్పించాలని, సింగరేణి యాజమాన్యం ఇచ్చిన 150 మస్టర్ల నిబంధన సర్క్యులర్లను వెంటనే ఉపసంహరించాలన్నారు. శ్రావణపల్లి ఓసి, కేకే6 గనులను టెండర్ ప్రక్రియ ద్వారా సింగరేణి చేపట్టాలని, దీర్ఘ కాలిక పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకుంటే జనవరి నెలలో సమ్మె నోటీస్ ఇస్తామని అందర్నీ కలుపుకు పోయి సమ్మె చేసైనా డిమాండ్లు సాధిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం, జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్,ఏరియా నాయకులు బానయ్య, టేకుమట్ల తిరుపతి, దినేష్, రాజేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





# ప్రజా వేదికలో బయటపడ్డ అవకతవకలు

- అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు
- ముధోల్ ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్
- రికవరీకి ఆదేశించిన డీఆర్డీఓ విజయలక్ష్మీ




**ముథోల్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలకు సిబ్బంది పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీఆర్డీఓ విజయలక్ష్మి హెచ్చరించారు. గురువారం మండల కేంద్రమైన ముధోల్ లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 15వ సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆమె పాల్గొన్నారు. మండలంలోని 19 గ్రామపంచాయతీలో ఈజీఎస్- పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కూలీ పనులతో పాటు మెటీరియల్ పేమెంట్ కింద మొత్తం రూ.8 కోట్ల 76 లక్షల పనులు చేపట్టారు. సామాజిక తనిఖీ బృందాలు 2024- 25 సంవత్సరంలో చేపట్టిన పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వివరాలను సేకరించారు. అలాగే పనులకు వెళ్లిన కూలీలను నేరుగా కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయిలో నిర్వహించిన గ్రామసభల్లో సామాజిక తనిఖీ బృందాలు గ్రామంలో చేపట్టిన పనులకు సంబంధించిన నివేదికలు చదివి వినిపించారు. సామాజిక తనిఖీ బృందాలు మండల స్థాయిలో నిర్వహించిన ప్రజావేదికలు గ్రామాల వారీగా నివేదికలను చదివి వినిపించారు. మొత్తం ఉపాధి హామీలో కూలీ పనులకు రూ 4 కోట్ల 60 లక్షలు కేటాయించారు. పంచాయతీరాజ్ శాఖకు మెటీరియల్ పనుల కింద రూ3 కోట్ల 98 లక్షల రూపాయలను కేటాయించి పనులు చేపట్టారు. చేపట్టిన పనులకు సంబంధించి బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి వివరాలను సేకరించారు. గ్రామాల్లో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు ఒకరికి బదులు మరొకరు పనులు చేపట్టడంతో పాటు ఒకే కుటుంబానికి రెండు జాబ్ కార్డులను అందించి నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు తెలిపారు. తమ కుటుంబ సభ్యులకి పెద్ద మొత్తంలో లబ్ధిచేకూర్చే విధంగా సిబ్బంది వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది. గ్రామాల్లో వేల సంఖ్యలో నాటిన మొక్కలు ఎండిపోవడం పట్ల అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూలీల నుంచి డబ్బులు వసూలు చేయడంతో పాటు చేయని పనులకు ఖాతాల్లో డబ్బులు వేయడం పట్ల ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం ఉందన్నారు. సిబ్బంది బాధ్యతగా వ్యవహరించి పనులు చేపట్టాల్సి ఉండగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. దీంతో బాధ్యులైన ఫీల్డ్ అసిస్టెంట్ పై సస్పెన్షన్ వేటు వేశారు. అధికారులు సైతం తమ తీరును మార్చుకోవాలన్నారు. పనుల్లో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మండల వ్యాప్తంగా సిబ్బంది నుంచి రూ.87, 194లు రికవరీ చేయాలని ఆదేశించారు. ఇకనైనా తీరును మార్చుకోవాలని సిబ్బందికి స్పష్టం చేశారు. డీఆర్డీఓ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉపాధి పనుల్లో పారదర్శకత, జవాబుదారితనానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సిబ్బంది సైతం బాధ్యతతో పనిచేయాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు చేపట్టిన పనులకు సంబంధించి రికార్డులను సామాజిక తనిఖీ బృందాలకు ఇవ్వలేదు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవ కుమార్, ఎంపీఓ శివకుమార్, ఏపీఒ శిరీష రెడ్డి, హెచ్ఆర్ మేనేజర్ సుధాకర్, విజిలెన్స్ ఆఫీసర్ నర్సయ్య, ఎస్ఆర్పి మహేష్, స్టేట్ టీమ్ మానిటరింగ్ ప్రోగ్రాం మేనేజర్ అశోక్, దత్తు, స్థానిక నాయకులు, ఉపాధి సిబ్బంది, పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**
**వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం**



**ఆసిఫాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్‌తో కలిసి జిల్లా పౌరసరఫరాలు, సహకార, వ్యవసాయ, రవాణా, తూనికలు కొలతలు, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో వానాకాలం 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోలు, ఏర్పాట్ల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం సీజన్ ధాన్యము కొనుగోలు ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా చేపట్టాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో అంచనా 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, 40 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను ఎత్తైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని, రైతులు ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టిన తరువాతే నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు, ప్యాడి క్లీనర్లు, డ్రయర్లు, తూకం యంత్రాలు, ట్యాబ్ లు, టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని పర్యవేక్షకులుగా నియమించడం జరిగిందని, ఇతర రాష్ట్రాల ధాన్యం జిల్లాలోకి రాకుండా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ, వెలుతురు ఇతర ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పౌరసరఫరాల అధికారి వసంతలక్ష్మి, జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, వ్యవసాయ, రవాణా శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
న్యాయస్థానాల్లో ఈనెల 15న జిల్లాలో నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.ప్రభాకర్ రావు సూచించారు. రాజీ పడదగ్గ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదేవీలు, చెక్‌బౌన్స్ కేసులను ఇందులో పరిష్కరించుకోవచ్చని సూచించారు. లోక్ అదాలత్‌లో కేసులకు శాశ్వత పరిష్కారం లభించడంతోపాటు అప్పీలుకు వీల్లేని విధంగా ఉంటుందన్నారు. దీంతో సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. సమావేశంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## శాంతిఖనిని సందర్శించిన విద్యార్థులు



**బెల్లంపల్లి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 8వ తరగతి విద్యార్థులు గురువారం శాంతిఖనిని సందర్శించారు. విద్యాపర్యటనలో భాగంగా శాంతిగని మైన్ ను విద్యార్థులు సందర్శించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ అబ్దుల్ ఖాదర్, గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, సేఫ్టీ ఆఫీసర్ రాజు పర్యవేక్షణలో విద్యార్థులకు గనులపై అవగాహన కల్పించారు. బొగ్గు గనుల ప్రాంతంలో బొగ్గు తవ్వకాల ప్రక్రియ, యంత్రాల వినియోగం, భూగర్భ గనుల నిర్మాణం, కార్మికుల భద్రతా చర్యల గురించి ప్రత్యక్షంగా వివరించారు. అలాగే గని అధికారులు విద్యార్థులకు బొగ్గు తవ్వక విధానం, విద్యుత్ ఉత్పత్తిలో బొగ్గు ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ చర్యలు, సింగరేణి కాలరీస్ కంపెనీ సేవా కార్యక్రమాల గురించి వివరించారు. విద్యా పర్యటనలు విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన, పరిశీలనా దృష్టి, సామాజిక బాధ్యతాభావం పెంపొందడానికి ఎంతో దోహదపడతాయన్నారు. పర్యటనలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యటనకు సహకరించిన ప్రాజెక్ట్ ఆఫీస్, మేనేజర్, సేఫ్టీ ఆఫీసర్, అధికారులకు డైరెక్టర్ రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ రాజ రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## యుడైస్, డీసీఎఫ్‌లో పూర్తి వివరాలు నమోదు చేయాలి



**ఆసిఫాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
యుడైస్, డీసీఎఫ్ 2025-26 ఓరియంటేషన్ కార్యక్రమం గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ సయ్యద్ ఆబిద్ అలీ మాట్లాడుతూ పాఠశాలల స్థాయిలో డేటా సేకరణ, ధృవీకరణ, సమయానికి ఆన్‌లైన్ ఎంట్రీ ప్రాముఖ్యతపై వివరించారు. పాఠశాల ప్రొఫైల్, విద్యార్థుల చేరికలు, ఉపాధ్యాయుల వివరాలు, మౌలిక వసతులు తదితర అంశాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్ధవ్, దేవాజి, మల్లేష్, రాము, స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

**కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ప్రీ ప్రైమరీ స్కూళ్లను సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని జల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ టీచర్లకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 41 ప్రీ ప్రైమరీ స్కూల్స్ ఉన్నాయని చెప్పారు. వీటిలో విధులు నిర్వహించేందుకు వచ్చిన దరఖాస్తులలో మెరిట్ ఆధారంగా పారదర్శకంగా టీచర్లను ఎంపిక చేశామని అన్నారు. ప్రీ ప్రైమరీ స్కూళ్లకు ఎంపిక చేసిన ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. పాఠశాలలకు వచ్చే పిల్లలకు వచ్చే పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల కంటే మెరుగ్గా విద్య అందుతుందనే నమ్మకాన్ని టీచర్లు కల్పించాలని తెలిపారు. ప్రతి ప్రీప్రైమరీ స్కూల్‌లో చేరే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పిల్లలకు అవసరమైన ఆట వస్తువులు ఇతర పరికరాలను నెల రోజుల లోపు అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రీ ప్రైమరీ స్కూల్స్‌లో పిల్లలను ఆకర్షించేందుకు వీలుగా పేయింటింగ్స్ వేయడం జరుగుతుందన్నారు. అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నవంబరు చివరి వరకు పూర్తి ఏర్పాట్లు చేసేందుకు కార్యాచరణ చేపట్టామని తెలిపారు. 3 నుంచి 6 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు బ్రెయిన్ డెవలప్‌మెంట్ అధికంగా ఉంటుందని చెప్పారు. చిన్నతనంలో పిల్లలకు చక్కగా ప్రేమ, అప్యాయతలతో బోధించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రస్తుత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 1000 ప్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అటవీ ప్రాంత ప్రజలందరికీ మెరుగైన వసతులు కల్పించాలి



## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని అటవీ ప్రాంత ప్రజలందరికీ మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జిల్లా స్థాయి అటవీ కమిటీ (డిఎల్‌సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా, మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు, ప్రాజెక్టులకు అటవీ శాఖ అధికారులు సహకరించాలని చెప్పారు. మెరుగైన వసతుల కల్పన ద్వారా అటవీ ప్రాంత ప్రజల అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. మెరుగైన రోడ్డు, రవాణా సౌకర్యాలు కల్పించడం ద్వారా జిల్లా కేంద్రానికి, మండలానికి కనెక్టివిటీ పెరుగుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి తమ పరిధిలో ఉన్న అటవీ అధికారులు శాఖాపరమైన అనుమతులు వీలైనంత త్వరగా ఇవ్వాలని అన్నారు. అనంతరం మాట్లాడుతూ, పివిటిజి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అడ్డంకులను తొలగించాలన్నారు. అవసరమైతే రెవెన్యూ, అటవీ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి సర్వే చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఎఫ్ఓ నాగిని భాను, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిపిఓ శ్రీనివాస్, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్ సుదర్శన్, రెవెన్యూ, అధికారులు పాల్గొన్నారు.




## పాత నేరస్తులకు కౌన్సిలింగ్

### నేర ప్రవృత్తిని వీడాలని సీఐ హెచ్చరిక

**తాండూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
తాండూర్ సర్కిల్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు సీఐ దేవయ్య గురువారం కౌన్సిలింగ్ ఇచ్చారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌడీ షీటర్లతో సమావేశమై నేరాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తన ఉంటే అధికారుల సూచనల ప్రకారం రౌడీ షీట్ తొలగిస్తామని అన్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారాలని హితవు పలికారు. నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. రౌడీ షీట్ ఉన్న ప్రతీ ఒక్కరిపై నిఘా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్సై కిరణ్ కుమార్ ఉన్నారు.

## సైన్స్‌మేళాలో విద్యార్థుల ప్రతిభ



**కాసిపేట, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కేంద్రంలో గురువారం జిల్లా స్థాయి యువజనోత్సవాల సందర్భంగా నిర్వహించిన సైన్స్ మేళా విభాగంలో కాసిపేట మండలంలోని ముత్యంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభచాటారు. పదో తరగతి విద్యార్థి విశ్వ సూర్య జిల్లా మొదటి బహుమతి సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. ముత్యంపల్లి పాఠశాల 9వ తరగతి విద్యార్థి అర్షిత్ రెండో బహుమతి, మూడో బహుమతి 9వ తరగతి రాహుల్ గెలుపొందారు. ఈ మేరకు గెలుపొందిన విద్యార్థులకు డీవైఎస్‌వో హన్మంత రెడ్డి, ఈడీ దుర్గప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఆఫీసర్ రాజ గోపాల్, గైడ్ టీచర్ బండ శాంకరి పాల్గొన్నారు.

## బీసీ సంఘం నాయకుడికి పరామార్శ

**తలమడుగు, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
తలమడుగు మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకల రవికాంత్ యాదవ్‌ను బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు పరామర్శించారు. రవికాంత్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు ఉన్నారు.



# రోడ్డును బాగు చేసిన యూత్ సభ్యులు



## అభినందించిన గ్రామస్తులు

**తలమడుగు, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
తలమడుగు గ్రామంలోని ప్రధాన రహదారి బీటీ రోడ్డుకి ఆనుకొని ఉన్న సీసీ రోడ్డును గ్రామ యువకులు మరమత్తులు చేశారు. రోడ్డు మొదల్లో గుంతలుగా మారడంతో అక్కడ వాహనాలు రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొంది. దీనిని గమనించిన స్థానిక బ్లూ బీమ్ యూత్ సభ్యులు వారి సొంత డబ్బులతో గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సహకారంతో గురువారం ఆ సీసీ రోడ్డు నుంచి బీటీ రోడ్డు వరకు ఆ గుంతలను పూడ్చి ఉదారతను చాటుకున్నారు. యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ప్రేమేందర్, గంగన్న, ప్రశాంత్, సందీప్, రామన్న, అఖిలేష్, జైపాల్ వినయ్, తరుణ్, పారిశుద్ధ్య కార్మికులు గంగన్న, మోహన్, సుధాకర్, భూమన్న, చిన్నన్న, అనిల్ తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై పోరాటాన్ని పల్లె పల్లెకు విస్తరిస్తాం



## బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రమేష్

**ఆసిఫాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలని కొంరం భీమ్ ఆసిఫాబాద్ బీసీ జేఏసీ చైర్మన్ రూప్ నార్ రమేష్ డిమాండ్ చేశారు. బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం వద్ద బీసీ జేఏసీ నాయకులు మౌన దీక్ష చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మాట్లాడుతూ జనాభాలో 10 శాతం ఉన్న అగ్రవర్ణాలు రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకొని, అన్ని రంగాలను శాశిస్తూ, బీసీలను అణగదొక్కుతున్నారని మండిపడ్డారు. జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలు మాత్రం అగ్రవర్ణ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలుగాను, ఓట్లు వేసే యంత్రాలుగాను మిగిలి పోతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, లేకుంటే బీసీ ఉద్యమాన్ని పల్లే పల్లేకు విస్తరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్తామన్నారు. దేశంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వచ్చిన తర్వాత రిజర్వేషన్లు లేని వర్గం అంటూ ఏదీ లేదన్నారు. దగాపడ్డ బీసీలు దండు కట్టే సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళనున్నట్లు రమేష్ రూపనార్ వెల్లడించారు. డిసెంబర్ మొదటి వారంలో బీసీల చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి చేపడతామని, జనవరి 4వ వారంలో లక్ష మందితో వేల వృత్తులు..కోట్ల గొంతులు అనే నినాదంతో హైదరాబాదులో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రేగుంట కేశవ్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బీసీ జేఏసీ కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్ కుమార్, బీసీ జేఏసీ ఉపాధ్యక్షులు పురుషోత్తం బాలేష్, గాజుల జక్కన్న,,, కాంద్రే విశాల్, పొన్న రమేష్, మాచర్ల శ్రీనివాస్, మిరాజ్ భాయ్, ని కూడా రవీందర్ అడ్వకేట్ , బీసీ జేఏసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పొన్నాల నారాయణ, నాగోష్య శంకర్, వైరాగడె మారుతి పటేల్, లోబడే లవ్ కుమార్, మామిడి కిరణ్, సెండె నాందేవ్, సిరికొండ సాయి కృష్ణ, డాక్టర్ రవి కాంత్, వనం మధుకర్, చేపడె సురేష్, చాటరి కారు, నికోడేనాను పాల్గొన్నారు.




## రిజర్వేషన్లు కల్పించాలని మౌన దీక్ష

**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం జిల్లా బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట జ్యోతిబా ఫులే, అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించి నోటికి నల్ల క్లాత్ కట్టుకుని నిరసన తెలిపారు. వెనుకబడిన సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బీసీ సంఘాల జిల్లా అధ్యక్షుడు చిక్కాల దత్తు, ప్రధాన కార్యదర్శి కలాల శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

## శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
కుల దురహంకార హత్యకు గురైన తలండి శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని పలు సంఘాల నాయకులు గురువారం తాహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. దహెగాం మండలం గెర్రె గ్రామంలో ఆదివాసీ మహిళ తలండి శ్రావణి ఈ నెల 18వ తేదీన కుల దురహంకార హత్యకు అయిందని తెలిపారు. కిరాతకంగా చంపిన శ్రావణి మామ శివార్ల సత్తయ్య, కుటుంబ సభ్యులు శివార్ల కుమార్, శివార్ల కవితలపై అట్రాసిటీ కేసుతో పాటు జీవిత ఖైదు విధించాలని, సత్తయ్యకు ఉన్న ప్రభుత్వ భూమిని శ్రావణి కుటుంబానికి ఇప్పించాలని, ప్రభుత్వ పరంగా ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని మిమ్మల్ని కోరారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో దినకర్, చిరంజీవి, కార్తీక్ రాజేందర్, తిరుపతి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.





## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి

**లక్షెట్టిపేట, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
విద్యార్థుల మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని ఆర్.సి.ఓ షేరు శ్రీధర్ అన్నారు. గురువారం మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో అండర్ 17 విభాగంలో అథ్లెటిక్ క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఆర్.సి.ఓ షేర్ శ్రీధర్ హాజరై అథ్లెటిక్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రీడల ద్వారా కూడా మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల ప్రతి సంవత్సరం పాఠశాల,కళాశాలలో జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో విద్యార్థులు అన్ని రకాల క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరుస్తారని తెలిపారు. ఈ అథ్లెటిక్ పోటీలలో జిల్లాలోని 12 గురుకుల పాఠశాలలకు చెందిన దాదాపు 400 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శైలజ, సిహెచ్ మంగ, ఏటీపీ తిరుమల్, డి డబ్ల్యు వాణి, ఆయా పాఠశాల, కళాశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఆశ్రమ పాఠశాల విద్యార్థి



**వాంకిడి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
వాంకిడి మండలం బంబర గ్రామంలోని ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి ఎన్. నాగేంద్ర రాష్ట్ర స్థాయి బాలుర కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ పోటీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ నెల 7,8,9 తేదీలలో జరగనున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. లక్ష్మీ ప్రసన్న, శారీరక విద్యా ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి నాగేంద్రను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, అధ్యాపక బృందంఅభినందించారు.

## అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

**లక్ష్మణచాంద, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
లక్ష్మణచాంద మండలం నర్సాపూర్ డబ్ల్యు గ్రామానికి చెందిన నవీన్ అనే వ్యక్తి ఈ నెల 3న ఇంట్లో నుంచి బయటకు వెళ్లి అదృశ్యమయ్యాడు.సాయంత్రం ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. గురువారం కాశిగూడ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో నవీన్ మృతదేహం లభ్య మైంది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.



# ఆశాలకు రూ. 26 వేల వేతనం చెల్లించాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి రంజిత్ కుమార్




**మంచిర్యాల, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ఆశాలకు రూ. 26 వేలు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించి చెల్లించాలి సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ కోరారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్. సమ్మక్క అధ్యక్షతన గురువారం మంచిర్యాల పట్టణంలో జరిగిన ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయు) మూడవ జిల్లా మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం, ఉద్యోగ భద్రత కల్పించకుండా శ్రమ దోపిడి గురి చేస్తుందనీ, కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. 20ఏళ్లు దాటిన కూడా ఉద్యోగ భద్రత, పెన్షన్, ఇతర సౌకర్యాలు ప్రభుత్వాలు కల్పించడం లేదని, ఇతర సేవలు అన్ని ఆశా వర్కర్లతో చేయించుకుంటున్న ప్రభుత్వాలు గుర్తింపు మాత్రం ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలనీ, పెండింగ్లో ఉన్న పిఆర్సీ డబ్బులను వెంటనే చెల్లించాలన్నారు. ఏఎన్సీ టార్గెట్ల పేరుతో ఆశ వర్కర్లను బెదిరించడం సరైనది కాదన్నారు. పెండింగ్‌లో ఉన్నటువంటి అన్ని రకాల డబ్బులు వెంటనే చెల్లించాలని, ప్రతి పీహెచ్సీలో ఆశా వర్కర్లకు కనిస సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రతి ఆశ వర్కర్ కు ప్రభుత్వం ఇచ్చేటువంటి సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఇటీవల చనిపోయిన ఆశా వర్కర్లకు, ప్రజా సంఘాల నాయకులకు సంతాపం ప్రకటించారు. జిల్లా కార్యదర్శి శోభ మూడేళ్ల కాలంలో జరిగిన పోరాటాలను తెలిపారు. మహాసభలో పట్టణ పౌర వేదిక కన్వీనర్ ప్రకాష్ , సీఐటీయూ జిల్లా నాయకులు దేవదాస్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గుమాసా అశోక్, జిల్లాలోని ఆశాలు పాల్గొన్నారు.

**నూతన జిల్లా కమిటీ ఎన్నిక**
మంచిర్యాల జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్‌నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా సంకె రవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎస్. శోభ, జిల్లా అధ్యక్షులుగా ఎస్. సమ్మక్క, జిల్లా కార్యదర్శిగా సరోజ, జిల్లా ఉపాధ్యక్షురాలుగా విజయలక్ష్మి, అరుంధతి, కవిత, జిల్లా కోశాధికారిగా పద్మ, జిల్లా సహాయ కార్యదర్శులుగా సునీత, సువర్ణ, ఉదయ, జిల్లా కమిటీ సభ్యులుగా అనురాధ, లక్ష్మి, భాగ్య, కవిత, రాజేశ్వరి, పుష్ప, లావణ్య, సుజాత, నీరజ, లీలలను ఎన్నుకున్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన




**కుభీర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రం కుభీర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం తెలంగాణ ఆర్టీఐ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై ఆ ఫోరం ప్రధాన కార్యదర్శి సయ్యద్ కలీం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ పౌరులకు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని పొందే హక్కు ఈ చట్టం కల్పించిందన్నారు. ఈ చట్టం ద్వారా పాలనలో పారదర్శకతను పెంచడంతో పాటు అవినీతిని తగ్గించడంలో తోడ్పడుతుందన్నారు. ప్రజల భాగస్వామ్యం పెరగ డంతో పాటు ఏ ప్రభుత్వ కార్యాలయంలో నైనా సమాచారం కోసం భారతీయ పౌరులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచిం చారు. దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లోపు సమాచారం అందించడం సంబంధిత శాఖ అధికారులపై ఉంటుందని తెలిపారు. ఈ సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ పాలడుగు సునీల్ కుమార్, ఫోరం జిల్లా ప్రచార కార్యదర్శి ఎం నవీన్, సయ్యద్ అబిద్ అలీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మకు 'అక్షరమాల' ను విజయవంతం చేయండి

### జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం




**మంచిర్యాల, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
అమ్మకు అక్షరం మాల కార్యక్రమం 2025-26 ను విజయవంతం చేయాలని జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్ కోరారు. ఉల్లాస్ కార్య క్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని మండల విద్యాశాఖాధికారి కార్యాల యంలో ఓబీ లు, విఓఏ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. ఉల్లాస్ కార్యక్రమంలో బాగంగా మండలంలో నిరక్షరాస్యులను గుర్తించి, వారికి చదువు నేర్పించుటకు వాలంటీర్ టీచర్స్‌ను గుర్తించి, ఉల్లాస్ యాప్‌లో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నిరక్షరాస్యులను అక్షరాస్య లుగా చేసే ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి, ప్రతి గ్రామ సంఘం నుండి ఇద్దరు ఓబిలకు, విఓఏలకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన సిఆర్పి లచే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని గ్రామస్థాయిలో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని అంకితభావంతో అందరూ కలిసి విజయవంతం చేసి, జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్, ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, విద్యాశాఖాధికారి దత్తు మూర్తి, మండల సమాఖ్య అధ్యక్షురాలు అనిత, ఏపీఎం చంద్రశేఖర్, సుమలత, చైతన్య, ఎస్ఈఆర్పి సిఆర్పిలు రజిత, స్వప్న, మహిళా సమాఖ్య కార్యాలయ సిబ్బంది మండలంలోని అన్ని గ్రామాల ఓబిలు, విఓఏలు పాల్గొన్నారు.



## విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

### బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

**మందమర్రి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
డిజిటల్ యుగంలోవిద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన పెంచు కావడంతో పాటు ప్రజలను వాటి బారిన పడకుండా చైతన్య వంతులను చేయాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ కోరారు. సైబర్ జాగరూకత దివాస్ లో బాగంగా గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో యువతరం ఇంటర్నెట్ వాడకంలో అత్యంత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంద న్నారు. సైబర్ నేరగాళ్లు అమాయకులను ఎలా లక్ష్యం చేసుకొని మోసగిస్తున్నారో ఉదాహరణలతో సహా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అవగాహన పొందిన విషయాలను కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులతో పంచుకోవాలని తద్వారా అందరికీ అవగాహన కలుగు తుందన్నారు. ముఖ్యంగా పార్ట్-టైమ్ జాబ్, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్, పెట్టుబడి మోసాలు, కస్టమర్ కేర్ సంబంధిత మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లోనూ అపరిచితుల నుండి వచ్చే లింకులు, కాల్స్, సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని ఎట్టి పరిస్థితు ల్లోనూ పంచుకోకూడదని సూచించారు. ఈ కార్యక్రమం లో సిఐ కేశశిధర్ రెడ్డి ఎస్సై ఎస్ రాజశేఖర్, ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వందేమాతర గేయం సామూహిక గీతాలాపన

**ఆసిఫాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 7న(శుక్రవారం) ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గేయ రచన చేసి 150 సంవత్సరాలు పూర్తయిందని, ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ, స్థానిక సంస్థల, ఎయిడెడ్ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమ సంబంధిత ఫోటోలు, వివరాలతో అదే రోజు సాయంత్రం ప్రభుత్వానికి సమర్పించాలని తెలిపారు.



## ప్రీ రిలీజ్ అమెరికాలో...

తెలుగు సినిమా ప్రచారం దేశాలు, ఖండాలు దాటిపోతున్న సంగతి తెలిసిందే. ఒకప్పుడు సినిమా ఈవెంట్లు ఎక్కు హైదరాబాద్ లో జరిగేవి. కానీ పాన్ ఇండియా ట్రెండ్ మొదలైన తర్వాత హైదరాబాద్ తో పాటు దేశంలో ఇతర ప్రాంతాల్లో..అవసరం అనుకుంటే విదేశాల్లో కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. పాన్ ఇండియాలో సినిమా రిలీజ్ అవుతుందంటే? దాదాపు మెట్రో పాలిటన్ సిటీస్ అన్నింటిని ప్రచారంలో భాగంగా కవర్ చేస్తున్నారు. టీమ్ తో ఆయా ప్రదేశాల్లో సినిమాకు సంబంధించిన ఏదో ఒక ఈవెంట్ నిర్వహిస్తున్నారు. అప్పుడప్పుడు అమెరికాలో కూడా ఈవెంట్లు నిర్వహించడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో తాజాగా `ది రాజాసాబ్` ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా అమెరికాలోనే ప్లాన్ చేస్తున్నట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. తెలుగులో కేవలం ప్రెస్ మీట్లతో సరిపెట్టి అమెరికాలో మాత్రం గ్రాండ్ గా ముందొస్తు వేడుక నిర్వహించాలని దర్శక, నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారట. అమెరికాలో భారీ ఎత్తున ఈవెంట్ నిర్వహించాలని..అందు కోసం ఖర్చు కూడా భారీగా పెడుతున్నట్లు సమాచారం. అమెరికాలో ఉన్న తెలుగు వారంతా హాజరయ్యేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారుట. అమెరికాలో తెలుగు సినిమా ప్రచారమంటే తెలుగు జనాలంతా తప్పక హాజరవుతారు. విదేశాల్లో ప్రభాస్ నటించిన సినిమా ఈవెంట్లు ఇంత వరకూ విదేశాల్లో పెద్దగా జరగలేదు. భారత్ సహా తెలుగు మార్కెట్ ని టార్గెట్ చేసుకునే ప్రచారం చేసేవారు. కానీ `రాజాసాబ్` విషయంలో అమెరికాలో ఈవెంట్ ప్లాన్ చేస్తున్నారంటే? ప్రత్యేకమైన కారణం ఏదో ఉండే ఉంటుంది. `రాజాసాబ్` సినిమాపై ఎలాంటి అంచనాలున్నాయో చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యేకంగా నిర్వహించిన ఓ ఆన్ లైన్ పోల్ లో `ఫౌజీ` కంటే `రాజాసాబ్` కే ఎక్కువ ఓట్లు పడ్డాయి. `రాజాసాబ్` రిలీజ్ ఆలస్యమైనా సినిమాపై బజ్ ఎక్కడా తగ్గలేదు. సినిమా పై ఎలాంటి నెగిటివ్ ఇంపాక్ట్ కూడా లేదు. ప్రభాస్ పాన్ ఇండియా క్రేజ్ నడుమ భారీ ఓపెనింగ్స్ సాధిస్తుందని అంచనాలున్నాయి. అందుకు తగ్గట్టే రిలీజ్ ప్లాన్ కూడా సిద్ధమవుతోంది. ప్రస్తుతం సినిమాకు సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఆ పనులన్నింటినీ పూర్తి చేసి సంక్రాంతి కానుకగా జనవరిలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు.





## సందీప్ రెడ్డి దృష్టిలో పడ్డ సుమంత్ ప్రభాస్

యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ నెక్స్ట్ ప్రభాస్ తో స్పిరిట్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాతో పాటు తన ప్రొడక్షన్ లో సినిమా చేయాలని అనుకుంటున్నాడట. తన సొంత నిర్మాణంలో సందీప్ వంగ సినిమా ఒకటి డిస్కషన్ లో ఉంది. ఈ సినిమాలో హీరోగా యువ టాలెంటెడ్ హీరో సుమంత్ ప్రభాస్ ని ఫిక్స్ చేశారట. సుమంత్ ప్రభాస్ యూట్యూబ్ సాంగ్స్ తో పరిచయమై మేం ఫేమస్ సినిమాతో డైరెక్టర్ కం హీరోగా అదరగొట్టాడు. ఇక నెక్స్ట్ గోదారి గట్టుపైన సినిమాతో వస్తున్నాడు. సుమంత్ ప్రభాస్ టాలెంట్ ని గుర్తించిన సందీప్ వంగ అతని ప్రొడక్షన్ లో సినిమా హీరోగా ఛాన్స్ ఇస్తున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమా ఒక కొత్త దర్శకుడు డైరెక్ట్ చేస్తాడని టాక్. సందీప్ సినిమా అంటే ఒక బ్రాండ్ లా తీసిన 3 సినిమాలతోనే ఒక క్రేజ్ తెచ్చుకున్నాడు. ఇక అతని ప్రొడక్షన్ లో సినిమా అంటే మాత్రం సంథింగ్ స్పెషల్ గా ఉంటుంది. ముఖ్యంగా సందీప్ నిర్మాతగా ఎంత ఇంపాక్ట్ చూపిస్తాడు అన్నది చర్చిస్తున్నారు. సుమంత్ ప్రభాస్ హీరోగా సందీప్ వంగ నిర్మాణంలో సినిమా వస్తుంది. ఐతే ఈ సినిమా కూడా సందీప్ డైరెక్ట్ చేసే సినిమాల్లా ఉంటుందా లేదా యువ టీం తో కొత్త కథలతో వస్తారా అన్నది తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా సుమంత్ ప్రభాస్ సందీప్ దృష్టిలో పడటం అతని కెరీర్ టర్నింగ్ పాయింట్ అని చెప్పొచ్చు. సుమంత్ ప్రభాస్ తో ఎలాగు సినిమా చేస్తున్నాడు కాబట్టి ప్రభాస్ తో సందీప్ వంగ చేస్తున్న స్పిరిట్ లో కూడా అతనికి ఏదైనా ఛాన్స్ ఇస్తాడేమో చూడాలి. ప్రభాస్ స్పిరిట్ పనుల్లో బిజీగా ఉన్న సందీప్ వంగ తన ప్రొడక్షన్ విషయంలో కూడా గట్టి ప్లానింగ్ తోనే వస్తున్నాడని అంటున్నారు. సందీప్ వంగ ఏం చేసినా సరే అదే ట్రెండ్ అవుతుంది. ప్రభాస్ స్పిరిట్ కోసం ఆడియో టీజర్ వదిలు సర్ ప్రైజ్ చేశాడు సందీప్. అది కూడా ఏ.ఐ వాడి దాన్ని చేయడం అందరినీ షాక్ అయ్యేలా చేసింది. ప్రభాస్ కూడా సందీప్ వంగ తో చేసే స్పిరిట్ కోసం చాలా ఎగ్జైటెడ్ గా ఉన్నాడని తెలుస్తుంది. సందీప్ కూడా ప్రొడక్షన్ లోకి వస్తే టాలెంటెడ్ పీపుల్ కి మంచి అవకాశాలు దొరికే ఛాన్స్ ఉంటుంది. మరి ఇంతకీ సందీప్ వంగ ప్రొడక్షన్ లో ఎలాంటి ప్రాజెక్ట్ వస్తుందో వెయిట్ చేయాల్సిందే. స్పిరిట్ ని త్వరలో సెట్స్ మీదకు తీసుకెళ్తున్న సందీప్ వంగ 2027 రిలీజ్ ప్లాన్ చేస్తున్నాడని టాక్. సో నెక్స్ట్ ఇయర్ సందీప్ డైరెక్షన్ సినిమా రాకపోయినా సుమంత్ ప్రభాస్ తో చేస్తున్న ఈ సినిమా మాత్రం రిలీజ్ అయ్యే ఛాన్స్ ఉంటుంది.

## హౌస్‌లో కంట్రోల్ తప్పా..



తెలుగులో అత్యంత పాపులర్ రియాలిటీ షో 'బిగ్‌బాస్' ప్రస్తుతం తొమ్మిదవ సీజన్‌తో ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రతి సీజన్‌లో కొత్త కాన్సెప్ట్, కొత్త కంటెస్టెంట్లతో రచ్చ రచ్చ జరుగుతుంటే, ఇప్పుడు షోలో జరుగుతున్న ఎంటర్టైన్‌మెంట్ మధ్య మాజీ కంటెస్టెంట్ విష్ణుప్రియ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యాయి. టెలివిజన్‌లో 'పోవే పోరా' వంటి షోలతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న యాంకర్ విష్ణుప్రియ, తన గ్లామరస్ లుక్స్, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండటం వల్ల యూత్‌లో మంచి ఫాలోయింగ్ సంపాదించింది. కొన్ని సంవత్సరాల క్రితం బిగ్‌బాస్ హౌస్‌లో పాల్గొన్న ఆమె, అక్కడ తోటి కంటెస్టెంట్ పృథ్వీతో ఉన్న స్నేహం, కెమిస్ట్రీ కారణంగా బాగా చర్చకు దారితీసింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో విష్ణుప్రియ తన బిగ్‌బాస్ అనుభవం గురించి ఓపెన్‌గా మాట్లాడింది. ఆమె చెప్పిన మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. "బిగ్‌బాస్ షోలో నేను డబ్బుల కోసమే పాల్గొన్నా. ఆ డబ్బుతో కొత్త ఇల్లు కట్టుకోవచ్చని అనుకున్నా కానీ అది జరగలేదు. ఇప్పటికీ నా పాత ఇంట్లోనే ఉంటున్నాను. నిజంగా చెప్పాలంటే బిగ్‌బాస్‌లో పాల్గొనడం నా జీవితంలో తీసుకున్న తప్పు నిర్ణయం. ఆ షోలో నేను ఏమీ నేర్చుకోలేకపోయాను. మళ్లీ ఆఫర్ వచ్చినా వెళ్లను. వెళ్లినందుకు నన్నే తిట్టుకున్నా. ఎందుకు వెళ్లానా అనిపించింది. నా చెప్పుతో నేనే కొట్టుకోవాలనిపించింది." అని బహిరంగంగా చెప్పింది. ఆమె ఈ వ్యాఖ్యలు బయటకు రాగానే సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. కొంతమంది నెటిజన్లు విష్ణుప్రియ నిజాయితీని ప్రశంసిస్తుండగా, మరికొందరు "ఇలాంటి విషయాలు పబ్లిక్‌గా చెప్పకూడదు" అంటూ కామెంట్లు చేస్తున్నారు. అయినా కూడా, విష్ణుప్రియ చెప్పిన ఈ మాటలు బిగ్‌బాస్ అభిమానుల్లో చర్చనీయాంశంగా మారాయి. కొందరు "ఇది షో వెనుక ఉన్న రియాలిటీ కావచ్చు" అంటుంటే, మరికొందరు ఆమెను ధైర్యంగా మాట్లాడిందని పొగిడుతున్నారు.

## భాగ్యశ్రీకి నవంబర్ టెన్షన్



మాస్ మహారాజా నటించిన మిస్టర్ బచ్చన్ మూవీతో తన గ్లామరస్ స్క్రీన్ ప్రెజెన్స్ తో అందరి మనసుల్నీ ఎట్రాక్ట్ చేసిన భామ భాగ్యశ్రీ బోర్సే. నటిగా మిస్టర్ బచ్చన్ తో అరంగేట్రం చేసిన భాగ్యశ్రీ, రెండో సినిమాగా విజయ్ దేవరకొండతో కలిసి కింగ్‌డమ్ చేసింది. ఈ రెండు సినిమాలూ సక్సెస్ అవకపోయినా భాగ్యశ్రీకి టాలీవుడ్ లో అవకాశాల పరంగా కొరత లేదు. తన అందం, అభినయం కారణంగా భాగ్యశ్రీ కి వరుస ఆఫర్లు వచ్చాయి. అందులో భాగంగానే తన వద్దకు వచ్చిన ఆఫర్లను అందుకున్న భాగ్యశ్రీ ఇప్పుడు నవంబర్ లో చాలా పెద్ద పరీక్షనే ఎదుర్కోబోతుంది. అమ్మడు నటించిన సినిమాలు రెండు వారాలా గ్యాప్ లో వరుసగా రిలీజ్ కాబోతున్నాయి. దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన కాంత సినిమాలో భాగ్యశ్రీ హీరోయిన్ గా నటించిన సంగతి తెలిసిందే. కాంత సినిమా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, మలయాళ భాషల్లో దుల్కర్ కు మంచి క్రేజ్ ఉండటంతో ఈ పీరియాడికల్ డ్రామాపై విపరీతమైన బజ్ నెలకొంది. కాంత మూవీలో భాగ్యశ్రీ నటిగా కనిపించనుండగా, ఈ క్యారెక్టర్ తో ఆడియన్స్ ను ఆకట్టుకుని మంచి రిజల్ట్ అందుకోవాలని చూస్తోంది భాగ్యశ్రీ. అదే జరిగితే కాంత సినిమా భాగ్యశ్రీ ఖాతాలో తొలి హిట్ గా నిలుస్తుంది. కాంత రిలీజైన తర్వాత నవంబర్ లోనే భాగ్యశ్రీ నుంచి మరో సినిమా రానుంది. అదే ఆంధ్రా కింగ్ తాలూకా. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా తెరకెక్కిన ఈ సినిమా ఓ హీరో అభిమాని జీవితం ఆధారంగా రూపొందింది. ఈ సినిమాలో భాగ్యశ్రీ ఓ ఎనర్జిటిక్ రోల్ లో కనిపించనుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద క్లిక్ అయితే అటు మాస్, ఇటు క్లాస్ ఆడియన్స్ కు అమ్మడు కనెక్ట్ అవుతుంది. పైగా ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన గ్లింప్స్, టీజర్, సాంగ్స్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ రావడంతో ఆంధ్రా కింగ్ తాలూకాపై మంచి అంచనాలున్నాయి. ఈ రెండు సినిమాలతో మంచి ఫలితాల్ని అందుకుని తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని చూస్తోంది భాగ్యశ్రీ. వీటిలో ఏ ఒక్క సినిమా హిట్టైనా భాగ్యశ్రీ కెరీర్ కు బూస్టప్ దక్కినట్టే. మరి నవంబర్ నెల అమ్మడికి ఏ మేర కలిసొస్తుందో చూడాలి.



## కొనసాగుతున్న కళాశాలల బంద్

**మంచిర్యాల, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ఫీరియంబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులను విడుదల చేయనందుకు నిరసనగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఉన్నత విద్యా సంస్థల నిరవధిక బంధు కొనసాగుతోంది. గురువారం మంచిర్యాల జిల్లాలోని డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యాలు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఏఓ రాజేశ్వర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల యాజమాన్యాలు మాట్లాడుతూ స్కాలర్షిప్ నిధులు రాకపోవడంతో విద్యాసంస్థలు నిర్వహించడం చాలా కష్టమవుతుందని, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కి జీతాలు ఇవ్వలేక, బిల్డింగ్ అద్దెలు చెల్లించలేని పరిస్థితుల్లో నిరవధిక బంద్ చేపట్టడం జరిగిందని, ప్రభుత్వం మాకు రావలసిన గత నాలుగు సంవత్సరాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిగ్రీ కళాశాల సంఘం చీఫ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గడిపల్లి నర్సయ్య, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణ, వివిడిసి కళాశాల కరస్పాండెంట్ చంద్రమోహన్ గౌడ్, ప్రిన్సిపల్ ఆర్. శ్రీనివాస్, వాగ్దేవి డిగ్రీ కళాశాల డైరెక్టర్ శ్రీకర్, మిమ్స్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ శ్రీధర్ రావు, శ్రీహర్ష డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మనోహర్ రెడ్డి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే బస్సు జాతర



**నిర్మల్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో ప్రజలు కార్మికులు వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది సిపిఐ పార్టీ త్వరలో బస్సు జాతర నిర్వహిస్తున్నట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి విలాస్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించి బాసర నుండి నిర్మల్ వరకు ఈ బస్సు జాతరలో ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని ఇందులో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనేలా పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. కార్యక్రమంలో రమేష్ శివాజీ గోపి మోహన్ కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులలో ఆలయంను కూల్చవద్దు

**బెల్లంపల్లి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో రోడ్డు విస్తరణ పనులలో భాగంగా అయ్యప్ప స్వామి ఆలయంను కూల్చవద్దని అయ్యప్ప స్వాములు మున్సిపల్ కమిషనర్ రమేష్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ముందుగా వారు అయ్యప్ప స్వామి ఆలయం నుండి కమిషనర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.




# బొగ్గు గనుల వద్ద ఏఐటీయూసీ ఆందోళన

**బెల్లంపల్లి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
పలు డిమాండ్ల సాధన కోసం సింగరేణి వ్యాప్తంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం గనుల వద్ద ఆందోళన చేసి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ప్రధానంగా మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేసి, పాత విధానంలోనే ఇన్వాలిడేషన్ నిర్వహించాలనీ, మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలనీ,సింగరేణి ఉద్యోగుల సొంత ఇల్లు పథకంను అమలు చేయాలనీ, అలవెన్స్‌లపై విధించే ఆదాయపన్నును కోల్ ఇండియా మాదిరిగా యాజమాన్యమే భరించాలనీ, మారుపేర్లతో ఉద్యోగాలు చేస్తున్న వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించి, విజిలెన్స్ ద్వారా విచారణ జరిపి పెండింగ్ లో ఉన్న వారికీ ఉద్యోగావకాశం కల్పించాలనీ, డిస్మిస్ ఉద్యోగులకు మరోక సారి ఉద్యోగావకాశం కల్పించాలనీ, డిసిప్లినరీ చర్యల కోసం 150 మస్టర్లు చేయాలనే సర్క్యులర్‌ను యాజమాన్యం వెంటనే రద్దు చేయాలనీ, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షను తక్షణమే నిర్వహించాలనీ, ఓవర్మెన్ పాస్ అయిన సీనియర్ మైనింగ్ సర్ధార్లకు డిప్లొమా హెూల్డర్లకు ఓవర్మెన్ పదోన్నతి కల్పించాలనీ డిమాండ్ చేస్తూ శాంతిఖని, కాసిపేట గనుల్లో ఆందోళన చేశారు. బెల్లంపల్లిలో మందమర్రి ఏరియా శాంతిఖని లో ఏఐటీయూసీ అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి మంతెన రమేష్ అధ్యక్షతన దాసరి తిరుపతి గౌడ్ పిట్ సెక్రటరీ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించి గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హాకి డిమాండ్ల మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి మంతెన రమేష్, రామచందర్, స్వామిదాస్, రాజలింగు, రమేష్, శ్రావణ్, రమేష్, భాస్కర్, ప్రవీణ్, శ్రీనివాస్,రాజేష్, టీ, రవి, వెంకటయ, రామకృష్ణ, సేఫ్టీ కమిటీ సభ్యులు, మైన్స్ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, టెంపుల్, క్యాంటీన్ కమిటీ సభ్యులు, రిలే సెక్రటరీ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి





## ఐటిడిఎ పీవో యువరాజ్ మర్మాట్

**ఉట్నూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ఈఎంఆర్ఎస్ పాఠశాలను సందర్శించి రిజిస్టర్లు, తరగతిగదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు అవసరమైన ఐరన్, సి విటమిన్ టాబ్లెట్లను అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వసతి గృహ పరిసరాలలో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు వంటశాల, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను అధ్యాపకులు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# తేమ నిబంధన లేకుండా సోయా కొనాలి

### జాతీయ రహదారిపై అన్నదాతల ఆందోళన

**బేల, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
బేల మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ లో సోయా కొనుగోళ్లు తొలిరోజే ఆందోళన కు దారి తీసింది. సోయా పంటలో తేమ శాతం అధికంగా ఉన్నందున కొనుగోలు చేపట్టమని అధికారులు చెప్పడంతో రైతులు ఆందోళనకు దిగారు. గురువారం జాతీయ రహదారిపై బైఠాయించి, రాస్తారోకో చేపట్టారు. దాదాపుగా గంట వరకు రైతులు రహదారిపై నిరసన చేపట్టడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. రైతుల నిరసనకు బిఆర్ఎస్ శ్రేణులు మద్దతు పలికారు. రాస్తారోకో విషయం తెలుసుకున్న తహసీల్దార్ రఘునాథ్ రావ్ రైతుల వద్దకు వచ్చి మీ న్యాయపరమైన డిమాండ్‌నుపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని ఎంత చెప్పిన రైతులు వినుపించుకోలేదు.. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం ఎలాంటి తేమ శాతం లేకుండా బేషరతుగా సోయా కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు ఎవ్వరు కూడా క్షేత్ర స్థాయిలో వెళ్లకుండానే ఎకరానికి 6 క్వింటాల దిగుబడి వచ్చిందని ఎలా చెప్తార అని వ్యవసాయ అధికారుల పని తీరు పైన మండిపడ్డారు. ఈ రోజు ప్రతి రైతుకి ఎకరానికి 9 నుండి 10 క్వింటాల సోయా దిగుబడి వచ్చిందని మార్క్ ఫెడ్ అధికారులు ఖచ్చితంగా రైతులు పండించిన ప్రతి గింజను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని యెడల రైతులందరు ప్రతి రోజు నిరసనలు, రాస్తారోకులు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.





## శ్రీ విఠలేశ్వర ఆలయంలో ముగిసిన కార్తీక మాసోత్సవాలు

### నెల రోజుల పాటు కొనసాగిన కాకడ హారతి

**కుభీర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలో మరో పండరీపురంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ విఠలేశ్వర ఆలయంలో కార్తీకమాస ఉత్సవాలు ఏడు రోజులపాటు ఘనంగా సాగాయి. చివరి రోజైన గురువారం ఆలయంలో విట్టల రుక్మిణి విగ్రహాలకు అభిషేకం పుష్పార్చనతో పాటు నూతన పట్టు వస్త్రాల సమర్పణ అనంతరం కాకడ హారతి జరిగింది. భక్తులు ఆలయానికి చేరుకుని పాండురంగడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఏడవ రోజు గురువారం విట్టల్ గురూజీ మహారాజ్ చే కాలా కీర్తన అనంతరం సాయంత్రం వేళలో శ్రీకృష్ణ జననం, శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారి ఉట్టి కొట్టే కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. అనంతరం భజనలు, మేళతాళాలతో పల్లకి ఊరేగింపు జరిగింది. ఆలయంలో అన్నదాన కార్యక్రమంతో ఈ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఆలయ చైర్మన్ పెంటాజీ, ఆలయ పూజారులు ప్రమోద్, రాజు మహారాజ్, పిరాజు, బచ్చు ప్రసాద్, ప్రకాష్, వాసుదేవ్, రాజన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

**ఆసిఫాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ఓటింగ్ మిషన్ గోదాంను కలెక్టర్ వెంకటేష్ దోత్రే గురువారం సందర్శించారు. భద్రత ఏర్పాట్లు, కెమెరా పర్యవేక్షణ, అగ్నిమాపక పరికరాలు, యంత్రాల నిల్వ విధానం అంశాలను సమీక్షించారు. ఈవీఎంలు భద్రతతో సంరక్షించబడాలని, అనధికార ప్రవేశాన్ని నిరోధించాలని ఆదేశించారు. తనిఖీ ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగం అన్నారు.



# నాణ్యత పేరుతో తిరస్కరిస్తున్నారు



- తేమ శాతం ఎక్కువ ఉన్న కొనుగోలు చేయాలి
- వాంకిడి జాతీయ రహదారిపై రైతుల రాస్తారోకో
- ఇరువైపులా పెద్ద సంఖ్యలో నిలిచిన వాహనాలు
- పోలీసులతో కర్షకుల వాగ్వాదం.. తోపులాట
- ఎమ్మార్వో హామీతో ఆందోళన విరమణ

**వాంకిడి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

సీసీఐ కేంద్రంలో తేమ శాతం ఎక్కువగా ఉన్న పత్తిని కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కుమరం భీం జిల్లా వాంకిడిలోని జీవీపీ ఆగ్రో జిన్నింగ్ మిల్లు ఎదుట జాతీయ రహదారిపై రైతులు ఆందోళన చేశారు. జిన్నింగ్ మిల్లులో సీసీఐ ద్వారా కొనుగోళ్లు బుధవారం ప్రారంభం కావడంతో 56 మంది రైతులు పత్తి విక్రయించేందుకు కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేశారు. గురువారం ఉదయం 10 గంటలకు రైతులు వాహనాల్లో పత్తిని నింపుకుని మిల్లుకు తీసుకు వచ్చారు. కేవలం పది పత్తి వాహనాలకు తేమ శాతాన్ని పరిశీలించారు. తేమ శాతం ఎక్కువగా ఉందని, 12 శాతం మించితే పత్తి కొనుగోలు చేయలేమని సీపీవో తేల్చి చెప్పారు. సీసీఐ ద్వారా పత్తి విక్రయించేందుకు ఎంతో ఆశతో వస్తే తేమపేరుతో కొనుగోలు చేయకుండా వెనక్కి పంపించడం ఎంతవరకు సమంజసమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ జిన్నింగ్ మిల్లు ముందు జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. సుమారు మూడు గంటల పాటు రహదారిపై బైఠాయించారు. ఇటీవల కురిసిన వర్షాలతో పత్తి పంట దెబ్బతిని పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితులు లేని సమయంలో సీసీఐ అధికారులు నిబంధనలు విధించడం సరైంది కాదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్లాట్ బుక్ చేసి సీసీఐ కేంద్రానికి తీసుకువచ్చిన పత్తిని కొనుగోలు చేసేంతవరకు ఆందోళన విరమించేది లేదని చెప్పారు. ఎస్సై మహేందర్, తహసీల్దార్ కవిత, వ్యవసాయ అధికారి గోపికాంత్ రైతులతో చర్చలు జరిపారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చూస్తామని చెప్పినా రైతులు వినిపించుకోలేదు. అనంతరం సీపీవో కిరణ్‌దేశ్‌ముఖ్‌ను పిలిపించి సీసీఐ ఉన్నతాధికారులతో రైతులను మాట్లాడించారు. తేమ శాతం నిబంధన కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు ఉంటుందని, ఉన్నతాధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించేలా చూస్తామని సీసీఐ అధికారులు చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో వాంకిడి మాజీ సర్పంచు బండె తుకారం, ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జెరాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు దీపక్‌ముండే, సీపీఎం రెడ్‌స్టార్ పార్టీ జిల్లా నాయకుడు తిరుపతి, రైతులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని జీవీపీ ఆగ్రో జిన్నింగ్ మిల్లు ముందు జాతీయ రహదారిపై రైతులు చేపట్టిన రాస్తారోకో కార్యక్రమంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. మూడు గంటల పాటు రాస్తారోకో చేయడంతో రెండు కిలోమీటర్ల మెర ఇరుపక్కల వాహనాలు భారీగా నిలిచిపోయాయి. సమీపంలో హెూటళ్లు లేకపోవడంతో మంచినీటి కోసం బస్సుల్లో ఉన్న ప్రయాణికులు, వాహన డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురైనారు. ఎండలో ఆందోళన చేస్తున్న అధికారులు పట్టించు కోకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.



# బాల్య వివాహాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

## డీసీపీవో బూర్ల మహేశ్



**ఆసిఫాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

బాల్య వివాహాల నిర్మూలనకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు డీసీపీవో బూర్ల మహేశ్ అన్నారు. గురువారం ఆసిఫాబాద్ మండలం పర్సనంబాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాల్య వివాహం చేయడం వల్ల చిన్నారుల భవిష్యత్తును నాశనం చేసినట్లు అవుతుందని, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎకడైనా బాల్య వివాహం జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 112, 1098కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్, ఎంపీవో మౌనిక, హెచ్ఎం వసంతరావు, సీడీఎస్ సూపర్‌వైజర్ లైలా, జెండర్ స్పెషలిస్ట్ రాణి, కౌన్సిలర్ చంద్రశేఖర్, శూర్ ఎన్జీవో ప్రతినిధులు దేవాజీ, ఉపాధ్యాయులు విట్టల్, మల్లేశ్, ఆత్మరావు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

**బెల్లంపల్లి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రైలు కిందపడి ఆత్మహత్య చేసు కున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. చిలువేరు రవితేజ(29) అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బెల్లంపల్లి రేషన్ రోడ్ మార్గ మధ్యలో గుర్తుతెలియని రాయల్ కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. వివాహ విషయంలో కుటుంబంలో తలెత్తిన కలహాలతో మనస్థాపాని గురై ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులు భావిస్తున్నారు. మృతుడు పట్టణంలోని కన్నాల బస్తి నివాసి అని రైల్వే పోలీసులు తెలిపారు. ఈ మేరకు జీ అర్ పీ కానిస్టేబుల్ సంపత్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




# నీటి కుంటలో పడి మహిళా మృతి

**సోన్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

సోన్ మండలం లోకల్ వెల్మల్ గ్రామంలో గురువారం సాయంత్రం సాయవ్వ (47) అనే మహిళ నీటి కుంటలో ప్రమాదవశాత్తు కాలు జారిపడి మృతి చెందింది. బట్టలు ఉతకడానికి వెళ్ళిన ఆమె నీటిలో పడిపోవడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపి తెలిపారు.

### కర్రలతో కొట్టి.. బండరాయితో మోది..

# తనయుడిని హతమార్చిన తండ్రి

**తానూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**



వేధింపులు తట్టుకోలేక కన్నకొడుకునే తన సోదరుడితో కలిసి హతమార్చాడో తండ్రి. ఈ ఘటన నిర్మల్ జిల్లా తానూర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొండ్యాడ రాజు(31) అనే యువకుడు కొన్నేళ్లుగా మద్యం తాగి వచ్చి రోజూ కు టుంబ సభ్యులతో గొడవపడేవాడు. మద్యం మత్తులో విచక్షణా రహితంగా ప్రవర్తిస్తూ అందరినీ వేధించేవాడు. బుధవారం గ్రామంలో జాతర సందర్భంగా నిర్వహించిన కుస్తీ పోటీల్లోనూ తాగిన మైకంలో ఆటంకాలు సృష్టించాడు. రాత్రి నయాబాదిలోని తన ఇంటికి వెళ్లి భార్య లావణ్యతోపాటు కుమార్తె, మేనత్తపై చేయి చేసుకున్నాడు. ఈ విషయాన్ని వారు గ్రామంలోని మరో ఇంట్లో నివాసం ఉంటున్న రాజు తండ్రి లాలన్నకు చెప్పారు. ప్రతి రోజు రాజు వేధింపులతో విసిగి పోయిన లాలన్న.. రాజును హతమార్చాలని నిర్ణయించుకున్నాడు. అనుకున్నట్లుగానే తన తమ్ముడు లక్ష్మణ్ కలిసి ఇంటికి వెళ్లి, కర్రలతో రాజుపై దాడి చేశారు. రాజు ఇంకా బతికే ఉన్నాడని నిర్ధారించుకున్న తర్వాత.. బండరాయితో అతని తలపై కొట్టి హత్య చేశారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో లొంగిపోయారు. ఘటన స్థలాన్ని చేరుకున్న సీఐ మల్లేష్, ఎస్సై హనుమాండ్లు మృతదేహాన్ని భైంసా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# యువకుడి మృతదేహం లభ్యం

**సిర్పూర్ (టి), నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**



మంగళవారం చుంచుపల్లి గ్రామ శివారులోని చెరు వులో సూరజ్ ఘురామి (33) మృతదేహం లభ్యమైంది. మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయిన సూరజ్, మద్యానికి బానిసై అప్పుడప్పుడు మానసిక స్థితి కోల్పోయి ప్రవర్తించేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని తండ్రి గౌర్ ఘురామి ఫిర్యాదు మేరకు సిర్పూర్ (టి) పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

## మైనర్ బాలికపై అఘాయిత్యం

# తండ్రీకొడుకులకు 20 ఏళ్ల జైలు శిక్ష

**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మైనర్ బాలిక(15)పై అఘాయిత్యానికి పాల్పడ్డ కేసులో తండ్రీ కొడుకులకు ఆదిలాబాద్ పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.శివరాం ప్రసాద్ 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ గురువారం తీర్పును వెలువరించారు. ఘాతుకానికి సహకరించిన మహిళకు మూడు నెలల జైలు శిక్ష విధించారు. లైజన్ అధికారి జి. పండరి తెలిపిన వివరాల మేరకు.. ఈ ఏడాది ఫిబ్రవరి 14న మధ్యాహ్నం సమయంలో సుష్మా అనే మహిళ బాధిత బాలికను తన ఇంట్లో టీ తాగటానికి ఆహ్వానించింది. బాలిక ఇంట్లోకి రాగానే సుష్మా బయట నుంచి తలుపులు వేసి కాపలా ఉండగా.. ఆమె భర్త ఇంగోలి అనిల్, అతని తండ్రి ఇంగోలి గంగాధర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. ఫిబ్రవరి 21న ఆదిలాబాద్ గ్రామీణ పీఎస్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 18 మంది సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రవీణ్ విచారించి నేరాన్ని రుజువు చేశారు. దీంతో న్యాయమూర్తి శిక్షను ఖరారు చేశారు. బాధితురాలికి ప్రభుత్వం రూ.5లక్షలు పరిహారం చెల్లించాలని ఆదేశించారు.

# యువతి ఆత్మహత్యకు కారణమైన యువకుడికి పదేళ్ల జైలు శిక్ష

**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ప్రేమించాక పెళ్లికి నిరాకరించటంతో మనస్తాపానికి గురైన యువతి ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన యువకుడికి న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మి పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ గురువారం తీర్పును వెలువరించారు. 2023 నవంబరులో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన కేసులో గురువారం న్యాయమూర్తి తీర్పును వెలువరించారు. లైజన్ అధికారి వెంకటమ్మ తెలిపిన వివరాల మేరకు.. తలమడుగు మండలం రుయ్యాడికి చెందిన యువతి ప్రణీష(21), కజ్జర్ల గ్రామానికి చెందిన ఉప్పారపు శ్రీనివాస్(21) రెండేళ్లుగా ప్రేమించుకున్నారు. అయితే ఆమెను వివాహం చేసుకోవడానికి యువకుడు అంగీకరించలేదు. దీంతో యువతి యాసిడ్ తాగింది. చికిత్స పొందుతూ మృతిచెందింది. ఆదిలాబాద్ వన్ టౌన్ పీఎస్‌లో కేసు నమోదు చేశారు. పది మంది సాక్షులను విచారించిన అనంతరం నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి శిక్ష ఖరారు చేశారు.

# ఆకు కూరలతో.. ఆరోగ్యం!

పచ్చని ఆకుకూరలు చూడటానికి ఎంతో ముచ్చటగొలుపుతాయి.. వీటిని కూరల్లో ఆరగిస్తే కూడా మానవ శరీరానికి ఎన్నో పోషకాలను అందిస్తాయి.. విటమిన్ల లోపం ఉన్న పిల్లలు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నవారు, గర్భిణులు ఇలా అందరూ ప్రతి రోజూ తాము తీసుకునే భోజనంలో ఆకు కూరగలను ఉండేలా చూసుకుంటే ఎంతో మేలు చేస్తాయంటున్నారు వైద్యులు.. ఏ ఆకు కూరలు ఎంత వరకు ఉపయోగ పడుతాయో తెలుసుకుందామా..!



## రోగ నిరోధక శక్తి పెంచే ఔషధాలు



### కరివేపకు..

సాధారణంగా వంటకాలలో వినియోగించే కరివేపాకు వల్ల మానవ శరీరానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా క్యాన్సర్ నివారకంగా ఉపయోగపడుతుంది. మలబద్ధక సమస్యతో ఇబ్బందులు పడుతున్నవారికి కరివేపాకు మంచి ఔషధంగా పనిచేస్తుంది. శరీరంలో ప్రముఖ అవయవమైన కాలేయాన్ని ఉత్తేజపరచడంలో కరివేపాకు ముఖ్యపాత్ర పోషిస్తుంది. కరివేపాకును పొడిగా చేసుకుని మనం తినే ఆహారంలో తీసుకుంటే రక్తపోటును అదుపు చేసుకోవచ్చు.

### పాలకూర..



పాలకూర, తోటకూర, పుంటికూర వంటి ఆకు కూరల్లో పుష్కలంగా అన్ని రకాల బీ కాంప్లెక్స్ విటమిన్లు ఉంటాయి. ఈ ఆకు కూరలు ముఖ్యంగా చర్మవ్యాధుల నిరోధానికి, రక్తహీనత కాకుండా తోడ్పడతాయి. అదేవిధంగా పలు ఆకు కూరలు తినడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది.



### కొత్తమీర..

సర్వసాధారణంగా ప్రతి వంటకంలో వినియోగించే కొత్తిమీర మనిషి ఆహారరుచిని పెంచేందుకు ఉపయోగపడుతుంది. కొత్తిమీరను ఉపయోగించి చేసే కూరగాయ వంటకాలు నోటికి రుచిని కలిగిస్తాయి. అదేవిధంగా విరేచనాలతో బాధపడేవారు కొత్తిమీరను తింటే ఉపయోగంగా ఉంటుంది. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో కొత్తిమీర ప్రముఖపాత్ర పోషిస్తుంది.



### చేమకూర..

చేమకూర శరీరంలోని ఎటువంటి రాయినైనా కరిగించే గుణం ఉంటుంది. కిడ్నీ వ్యాధి ఉన్నవారు చేమకూర లేదా చామగడ్డతో తయారు చేసిన వంటకాలను అధిక మొత్తంలో తీసుకుంటే మంచిది. మూలవ్యాధికి ఈ కూర మంచి విరుగుడు. తరుచూ వాడితే మూల వ్యాధిని నివారించవచ్చును.



### చింతచిగురు..

చింత చిగురు ఇష్టపడని వారంటూ ఉండరు. చింత చిగురుతో తయారు చేసిన మాంసం, చికెన్ వంటకాలు భలే రుచిగా ఉంటాయి. చింత చిగురులో విటమిన్-సీ అధికంగా ఉంటుంది. కాబట్టి రక్తశుద్ధితో పాటు కాలేయానికి పుష్టినిస్తుంది. అంతే కాకుండా పైత్యం, వికారాలు, మచ్చలను కూడా నివారిస్తుంది. ఉదయం అరకప్పు చింత చిగురు రసం తాగితే పచ్చకామెర్లు మాయం అవుతాయి. అలాగే లాలాజల గ్రంధిని ఉత్తేజపరుస్తుంది. నోటికి రుచిని అందిస్తుంది.





### పొన్నగంటి కూర..

పొన్నగంటి కూర గ్రామీణ ప్రాంతాల చేలో విరివిగా లభిస్తుంది. అన్ని ఆకు కూరల్లోకెల్ల ఇందులో అధిక విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా కంటిచూపును మెరుగు పరుస్తుంది. శరీరానికి చలువనిస్తుంది. కడుపులో చేరిన తలవెంట్రుకలను సైతం నశింపజేస్తుంది. దీన్ని పొడికూర, పప్పు, వేపుడు మాదిరిగా వివిధ రకాలుగా వండి ఆరగించొచ్చు.

### పుదీన..



పుదీన సుగంధభరితమైంది. దీన్ని భుజించడం వల్ల మెదడుకు చురుకుదనంతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుంది. పుదీన ఆకులను స్నానపు నీటిలో కలిపి స్నానం చేస్తే రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. పడిగడుపున పుదీన ఆకును ఆరగిస్తే గ్యాస్ సమస్యను నివారిస్తుంది. పుదీన రసంతో గొంతు నొప్పి, తలనొప్పి తగ్గుతుంది.

### ముల్లంగి ఆకు..



ముల్లంగి అనేది ఆకు కూరకన్నా దుంపగా అధిక ప్రాధాన్యం పొందింది. ముల్లంగి ఆకును కూడా కూరగా వండుకుని తినవచ్చనేది మన ప్రాంతంలో అంతగా ప్రాచుర్యంలో లేదు. ముల్లంగి సర్వరోగ నివారణిగా పేర్కొంటారు. ముల్లంగి తినడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి రోగాలభారిన పడకుండా ఆరోగ్యంగా ఉండగలం. విరేచనాలకు విరుగుడులా పనిచేస్తుంది. శరీర గాయాలకు మందుగా కూడా పనిచేస్తుంది.

### మెంతికూర..



మెంతికూర రక్తపోటుకు దివ్య ఔషధం, రక్తపోటు వ్యాధి ఉన్న వారు ఎక్కువగా మెంతి కూరను తీసుకోవాలని వైద్యులు సలహాలనిస్తున్నారు. ఇది రక్తపోటును స్థిరంగా ఉంచుతుంది. ముల్లంగి, మెంతి కూర రెండు రంగరించి సేవిస్తే మూత్రాశ యంలోని రాళ్లు సైతం కరిగిపోతాయి. డుతుంది. పడిగడుపున పుదీన ఆకును ఆరగిస్తే గ్యాస్ సమస్యను నివారిస్తుంది. పుదీన రసంతో గొంతు నొప్పి, తలనొప్పి తగ్గుతుంది.



## దోపిడీకి పాల్పడిన ముగ్గురు

**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలో దోపిడీకి పాల్పడిన ముగ్గురు నిందితులను గురువారం అరెస్టు చేసినట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు. ఈ నెల 2న ఆదిలాబాద్ పట్టణంలో రూ.2వేల తో పాటు 2 సెల్‌ఫోన్‌లను దొం గిలించిన ఆదిలాబాద్ పట్టణంలోని బద్మా మొహల్లాకు చెందిన ఆటో డ్రైవర్ అస్లమ్ ఖాన్, కోలిపురకు చెందిన అక్బర్ అలీ, చిల్కూరి లక్ష్మీనగర్‌కు చెందిన అస్లమ్ ఖాన్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

## ఇద్దరు పశువుల దొంగలు అరెస్టు

**కోటపల్లి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కొల్లూర్‌లో పశువును దొంగిలించిన ఇద్దరిని గురువారం అరెస్టు చేసి నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు. కొట్టె మల్లయ్యకు చెందిన ఎద్దు కనిపిం చడంలేదని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పెద్ద పల్లి జిల్లా మంథనికి చెందిన రవి, సమ్మయ్యగా గుర్తిం చి అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు వివ రించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్యాం, హోంగా ర్డు నరేశ్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై దాడి చేసిన వ్యక్తి

**శ్రీరాంపూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనిసీ టైప్ క్వార్టర్‌లో నివాసం ఉంటున్న లక్ష్మీపై దాడి చేసిన కేసులో పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన కుడుదల వెంకటేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంతోష్ గురువారం తెలి పారు. ఈ నెల 1న వెంకటేశ్ వైపై రూటర్ రిపేరు అని చెప్పి ఇంటికి వచ్చాడని, డబ్బులు కావాలని వైరత్‌తో దాడి చేశాడని, మహిళ అరవడంతో అక్కడి నుంచి పారిపోయాడని తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు.

## ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్టు

**భీమారం, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని ఐటీడీఏ కాలనీ వద్ద గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను గురువారం అరెస్ట్ చేసినట్లు శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు ఎస్సై శ్వేత తన సిబ్బందితో కలిసి వెళ్లి దుర్గం సంపత్ (తాళ్లగూడెం, భీమారం మండలం) గోదారి దిలీప్ (నర్సింగాపూర్, భీమారం)ను తనిఖీ చేయగా సంపత్ వద్ద 15 గ్రాముల గంజాయి లభించింది. కిష్టంపేటకు చెందిన అర్జున్ వద్ద గంజాయి కొనుగోలు చేసుకుని వచ్చాడు. తెచ్చిన దాంట్లో కొంత సేవించి మరికొంత అమ్మేందుకు ఎదు రు చూస్తుండగా దిలీప్ వచ్చి కొనుగోలు చేశాడు. ఈ మేరకుఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## అదుపుతప్పి లారీ బోల్తా

**తానూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

తానూరు మండలంలోని భైంసా – నాందేడ్ జాతీయ రహదారిపై బోంద్రట్ ఎక్స్ రోడ్డు సమీపంలో గురు వారం లారీ బోల్తా పడింది. స్థానికులు, డ్రైవర్ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన డ్రైవర్ భాస్కర్, క్లీనర్ అలీ గురువారం లారీలో నిత్యా వసర సరుకుల లోడుతో గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి విజయవాడకు వెళ్తుండగా అదుపుతప్పి బోల్తా పడింది. ఘటన సమయంలో రహదారిపై ఎలాంటి వాహనాలు లేక పోవడంతో పెనుప్రమాదం తప్పింది. క్లీనర్ అలీకి స్వల్ప గాయాలు కాగా భైంసాలోని ఓ ప్రై వేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

# 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందే



బీసీ జేఏసీ నాయకుల డిమాండ్ - నల్లబ్యాడ్జీలు ధరించి, మోకాళ్లపై కూర్చొని నిరసన

**మంచిర్యాల, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాల్సిందేనని బీసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మంచిర్యాలలోని ఐబీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి, మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి తొమ్మిది నెలలు గడుస్తున్నా, ఇంతవరకు గవర్నర్ ఆమోదించకానీ, పార్లమెంటు ఆ మోదం కానీ పొంద లేదని అన్నారు. ముస్లింల జనాభాను అడ్డంపెట్టుకుని రాజకీ యపార్టీలు కుంటిసాకులు చెబుతున్నాయని మండిపడ్డారు. అగ్రవర్ణాలు 10 శాతం రిజర్వేషన్లను ఆమోదించుకొని, దేశ జనాభాలో అధిక శాతమున్న బీసీలకు మాత్రం అన్యాయం చేస్తున్నారన్నారు. ఇక ఊరుకునేది లేదని, తెలంగాణ ఉద్య మం మాదిరిగానే బీసీ రిజర్వేషన్లకోసం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు డాక్టర్ నీలకంఠేశ్వర్‌గౌడ్, కందుల శ్రీనివాస్, రాజేశంగౌడ్, శ్రీనివాస్, రమేశ్, లింగన్న, శ్రీనివాస్, రాజారెడ్డి, శంకర్‌గౌడ్, కుమార్, గొల్ల రాజన్న, చందు పాల్గొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థులు చేస్తున్న దీక్షకు మద్దతుగా గురువారం మంచిర్యాలలోని గాంధీ పార్కులో శ్రీభక్త మార్కండేయ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో దీక్షచేపట్టారు. పలువురు మాట్లాడుతూ 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు ఉద్యోగ, విద్యావకాశాల్లో న్యాయం జరగాలంటే 42 శాతం రిజర్వేషన్ల అమలే మార్గమని, ఇది అమలు కాకుండా కొంత మంది అగ్రవర్ణాల వారు అడ్డుకోవడం బాధ కరమన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటయ్య, వేముల అశోక్, చెలిమెల అంజన్న, అంకం సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జా కేసులో ముగ్గురి అరెస్టు

**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

భూకబ్జా, నకిలీ రికార్డులు, మోసం కేసులో నలుగురిపై కేసు నమోదు చేసిన ముగ్గురిని అరెస్టు చేసినట్లు మావల సీఐ కర్రె స్వామి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. కోదే శ్రీనివాస్‌కు 2024 జనవరి 23న రేండ్ల శ్రీనాథ్ కేఆర్కే కాలనీకి చెందిన 625 చదరపు అడుగుల స్థలాన్ని రూ.4.25లక్షలకు విక్రయించాడు. మున్సిపల్ కార్యాలయంలో ఆర్‌ఎస్‌ఐగా పని చేసిన జాదవ్ కృష్ణతో కుమ్మక్కై తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించి అసెస్మెంట్ చేయించాడు. ఇందుకు షేక్ ఫేరోజ్, సయ్యద్ రెహాన్ హష్మీతో కలిసి కుట్ర పన్నాడు. శాంతినగర్‌కు చెందిన రేండ్ల శ్రీనాథ్, కేఆర్కే కాలనీకి చెందిన ప్రైవేట్ ఉద్యోగి షేక్ ఫేరోజ్, ట్రాన్స్‌పోర్టు వ్యాపారి సయ్యద్ రెహాన్ హష్మీలను ఈ నెల 5న అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారు.

## నలుగురిపై వీధి కుక్కల దాడి

**ముథోల్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ఓ వైపు వీధి కుక్కలు.. మరో వైపు కోతులు రోజురోజుకూ రెచ్చిపోతున్నాయి. చిన్న పిల్లలు, వృద్ధులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నాయి. బాసరలోని కొత్వాల్ గల్లీలో గురువారం నలుగురు చిన్నారులపై వీధికు క్కలు దాడిచేయడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు కుక్కలను తరిమికొట్టారు. క్షతగాత్రులను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. కుక్కల బెడదపై పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని కుక్కల బెడద నివారించాలని కోరుతున్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నార్నూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

నార్నూర్ మండల కేంద్రంలో గురువారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో పండించిన పంటలను ప్రభుత్వ మార్కెట్ యార్డులకే విక్రయించాలన్నారు. ప్రైవేటు దుకాణాల్లో విక్రయించి మోసపోవద్దని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సోయం మారుతి, ఆడే గణేష్, జాదవ్ కైలాష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.





## మొదటి స్థానంలో నిలిచిన నిర్మల్ జట్టు

**తాండూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

తాండూర్ మండలం అచలాపూర్ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి అండర్-17 బాలికల కబడ్డీ టోర్నమెంట్ కం సెలక్షన్స్ గురు వారం నిర్వహించారు. టోర్నమెంట్లో మొదటి స్థానం నిర్మల్ జట్టు, 2వ స్థానంలో ఆసిఫాబాద్ నిలిచాయని పీఈటీ సాంబ మూర్తి తెలిపారు. ఇక్కడ ఎంపికైన జట్టు ఈనెల 8 నుండి 10 వరకు బయ్యారంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారన్నారు.

## విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి



**ఉట్నూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్య, మధ్యాహ్న భోజనంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిం చాలని ఆదివాసీ గిరిజన సంఘం మండలాధ్యక్షుడు కోట్నాక్ సక్కు అన్నారు. ఆయన గురువారం గాదిగూడ మండలంలోని పలు పాఠశాలల్లో సందర్శించారు. గిరి జన ఏజెన్సీ ప్రాంతమైన గాదిగూడలో ఎక్కువ మంది ఆదివాసీ విద్యార్థులే ఉంటారని, వారికి ఉన్నత స్థాయి బోధించాలని ఉపాధ్యాయులను కోరారు.

## వ్యవసాయ శాఖ కమిషనర్‌ను సన్మానించిన ఎమ్మెల్యేలు

**ముథోల్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**

యూరియా కొరతను అధిగమించడంలో సహకరించిన రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ డా. గోపిని సిర్పూర్ ఎమ్మె ల్యే హరీష్ బాబు, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ లు గురువారం వ్యవసాయ కమిషనరేట్‌లో కలిసి సన్మా నించారు. యూరియా కొరతను అధిగమించడంలో సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖకు సంబంధించిన పలు అంశాలను వారితో చర్చించామన్నారు.

# ఉమ్మడి జిల్లాలో జోరుగా గుట్కా దందా

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

వాణిజ్య పన్నుల శాఖ మామూళ్ల మత్తులో జోగుతోంది. అధికారులు, సిబ్బంది తీరు వల్ల రాష్ట్ర సర్కారు ఖజానాకు భారీగా ఆదాయం గండి పడుతున్నదన్న ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. వాణిజ్య పన్నుల శాఖ ఈ అక్రమ రవా ణాను చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంపై బహిరంగం గానే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**జోరుగా గుట్కా అక్రమ రవాణా..?**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు జోరుగా గుట్కా అక్రమ రవాణా జరుగుతోంది. కర్ణాటక రాష్ట్రంలోని తుమ్మూరు, బీదర్ ప్రాం తాల నుంచి ప్రతి రోజు ఒకటి లేదా రెండు లోడ్ల చొప్పున గుట్కా రవాణా జరుగుతున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా ఆదిలాబాద్, నిర్మల్ పట్టణాలకు ఈ గుట్కా సరఫరా జరు గుతున్న ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడి వ్యాపారులు ఈ దందాతో కోట్లకు ఎదిగారని, అక్రమ రవాణాను అడ్డుకునే ప్రభుత్వ శాఖల అధికారులను తమ దారిలోకి తెచ్చుకున్నా రన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇక్కడి నుండి జన్నారం, ఉట్నూర్, ఇచ్చోడ, బోథ్, భైంసా, ముథోల్ సహా అన్ని మం డల కేంద్రాలకు, మహారాష్ట్రలోని అప్పారావ్ పేట్, శివుని, ఇస్లాపూర్, హిమాయత్‌నగర్ తదితర ప్రాంతాలకు జోరుగా రవాణా చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రంలోని తుమ్మూరు బీదర్ ప్రాంతాల నుండి అక్రమంగా తరలిస్తున్న గుట్కా వ్యాపారం వెనుక పెద్ద మొ త్తంలో వాణిజ్య పన్నులు ఎగవేస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి లోడు తెస్తే అందులో వంద నుంచి 150 బస్తాల గుట్కా రవాణా చేస్తున్నారని, రసీదులు మాత్రం 50 బ్యాగులకే చెల్లిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతున్నదన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంలో వాణిజ్య పన్నుల శాఖ ఉదాసీ నంగా వ్యవహరించడం వల్లనే రాష్ట్ర ఖజానాకు చిల్లు పడు తోందని చెబుతున్నారు. పెద్ద మొత్తంలో అక్రమ రవాణాతో పాటు, సర్కారు ఖజానాకు చిల్లు పెడుతున్న భారీ రాకెట్‌పై యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన టిప్పర్

**బెజ్జూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండలంలోని రెబ్బెన గ్రామ సమీపంలో నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాన్ని గురువారం సాయంత్రం టిప్పర్ ఢీ కొట్టింది. టిప్పర్ డ్రైవర్ మద్యం మత్తులో అతి వేగంతో కిరణ్ ట్రాన్స్ పోర్ట్ టిప్పర్ వేగంతో వచ్చి, ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. అనంతరం యాప చెట్టును ఢీ కొట్టడంతో అక్కడే ఆగిపోయింది. ద్విచక్ర వాహనం పై ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని రెబ్బెన గ్రామస్తులు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన టిప్పర్ డ్రైవర్ పై, యజమానిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ప్రాణం తీసిన బీడీ.. వృద్ధుడు సజీవ దహనం

**దండేపల్లి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**



ఓ వృద్ధుడి ప్రాణాలను బీడీ బలి తీసుకుంది. మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యాడు. ఈ దారుణ ఘటన మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండల పరిధిలోని తళ్లపేట గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తళ్లపేట గ్రామానికి చెందిన నాగయ్య (55) తన భార్య, కుమారుడు, కోడలితో కలిసి నివాసం ఉంటున్నాడు. అయితే బుధవారం రాత్రి తన గదిలో నాగయ్య ఒంటరిగా నిద్రించాడు. బీడీ తాగే అలవాటు ఉండడంతో.. అర్ధరాత్రి వేళ వెలిగించాడు. దాన్ని ఆర్పేయకుండానే నిద్రలోకి జారుకున్నాడు. మంటలు మంచానికి అంటుకున్నాయి. దీంతో క్షణాల్లోనే బెడ్‌షీట్లకు మంటలు వ్యాపించి, నాగయ్య సజీవ దహనమయ్యాడు. కాలిన వాసన రావడంతో కుమారుడు, కోడలికి మెలకువ వచ్చింది. అప్పటికే మంటల్లో కాలిపోయిన నాగయ్యను బయటకు లాగారు. కానీ అప్పటికే ప్రాణాలొదిలాడు. మృతుడి భార్య రాణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకునిమృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**మంచిర్యాల, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందిన ఘటన మంచిర్యాలలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జి ఏరియాలో నివాసముంటున్న రౌతు రాజన్న (58) అనే వ్యక్తి ఎల్ ఐసీ ఏజెంట్‌గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నెల 3వ తేదీన పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై గోదావరిఖనికి వెళ్తుండగా సింగరేణి జీఎం కార్యాలయ వద్ద వెనక నుంచి అతివేగంగా వచ్చిన కారు ఢీ కొట్టింది. దీంతో అతడి తలకు తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించి చికిత్సను అందించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఈ మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో భార్య వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పత్తి కొనుగోళ్లు

- సీసీఐ కేంద్రాల్లో పత్తి విక్రయించండి
- రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి
- ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి పత్తి కొనుగోళ్లను ప్రారంభించిన కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
రైతులు పత్తి పంటను సీసీఐ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం బూర్గుడ గ్రామ శివారులోని ఆర్.ఎస్. జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షే మం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి పంట కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు తాము పండించిన పత్తి పంటను దళారులకు, ప్రైవేట్ వ్యాపారస్తులకు విక్రయించి నష్టపోకూడదని తెలిపారు. ప్రతి రైతు కపాస్ కిసాన్ యాప్ ను వినియోగించుకోవాలని, తమ వివరాలు నమోదు చేసుకోవాలని, ఆ దిశగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో 3 లక్షల 30 వేల ఎకరాలలో పత్తి పంట సాగు చేశారని, సుమారు 38 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో 24 జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూ.8,110లు మద్దతు ధర అందిస్తుందని, ప్రభుత్వం చెల్లిస్తున్న మద్దతు ధర, తేమశాతం అంశాలపై ప్రజలందరికీ తెలి సే విధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, వ్యవసాయ శాఖ అధికారి మిలింద్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, సిసిఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.



## అడెల్లి పోచమ్మ చల్లగా చూడమ్మా

నేడు ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన

**సారంగాపూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్రంతో పాటు ఉత్తర తెలంగాణలోని భక్తుల ఇలవేల్పు దైవంగా కొలిచే మహా అడెల్లి పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన శుక్రవారం నిర్వహించనున్నారు. ప్రాచీన దేవాలయాల్లో ఒకటైన అడెల్లి పోచమ్మ ఆలయం సారంగాపూర్ మండలంలోని అడెల్లి గ్రామ సమీపంలో ఎన్నో సంవత్సరాల క్రితం ఏర్పాటయింది. ఈ ఆలయానికి తెలంగాణ రాష్ట్రం తో పాటు మహారాష్ట్ర చత్తీస్గడ్ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రతి సంవత్సరం మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయి తీగా ఉంటుంది. అడెల్లి ఆలయం గుడి చిన్నదిగా ఉండడం భక్తులకు ఇబ్బందిగా ఉండ డంతో దేవాదాయ మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి 6.60 కోట్లతో కొత్త నమూనా కృష్ణ ఏకశిలాలతో కొత్త మందిరాన్ని మంజూరు చేశా రు. 2023లో పనులు ప్రారంభించగా ఇటీవలే కృష్ణ శిలలతో వైభవంగా విశాలంగా నిర్మించారు. తమిళనాడుకు చెందిన కళాకారులతో పోచమ్మ విగ్రహంతో పాటు సప్త చెల్లెలు పోతరాజులు ధ్వజస్తంభం చుట్టు ప్రహరీ గోడ అధునాతన సదుపాయాలతో ఈ ఆలయం నిర్మించారు. భక్తుల ఇలవేల్పుగా కొలిచే అడెల్లి పోచమ్మ ఆలయంలో నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన శుక్రవారం జరగనుంది ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హాజరవుతున్నారు. ఈనెల మూడు నుంచి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించగా వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి వేడుకల్లో పాల్గొన్నారు. శుక్రవారం నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్టాపనకు వివిధ పీఠాపతులను ప్రముఖులు హాజరుకాను నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఏర్పాట్లను మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు ఆలయ కమిటీ చైర్మన్ బోజ గౌడ్ ఆల ఈవో భూమన్న ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు భక్తులకు అన్న ప్రసాదాన్ని నిర్మల్ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో అందించనున్నారు.





## నియోజకవర్గ అభివృద్ధిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ విఫలం

**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం షేక్‌పేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, రెండేళ్లుగా పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించలేదన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే అవకాశం భారతీయ జనతా పార్టీకి ఇవ్వాలని కోరారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**మంచిర్యాల, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాలలోని ఓకన్వెన్షన్ హాల్‌లో గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రకాష్ మాట్లాడుతూ.. సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోవడాన్ని ఆసరాగా చేసుకుని డబ్బు ఆశ చూపి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.

## ప్రేమించిన అమ్మాయి ఆత్మహత్యకు కారణమైన వ్యక్తి అరెస్ట్

**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నిరాకరించి ఆమె ఆత్మహత్యకు కారణమైన నిందితుడు శ్రీనివాస్‌కు శిక్ష విధించినట్లు అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి రాజ్యలక్ష్మి గురువారం తెలిపారు. తలమడుగు మండలానికి చెందిన బాధితురాలు ప్రణీత, శ్రీనివాస్ మధ్య 2సం.ల ప్రేమ వ్యవహారం కొనసాగింది. ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు నిందితుడికి 10 సంవత్సరాల శిక్ష విధించినట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.

## బోధనా నైపుణ్యాలను పెంచుకోవాలి

**లక్షెట్టిపేట, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను పెంచుకుంటే విద్యార్థులకు పాఠాలు సులువుగా అర్థమవుతాయని లక్షెట్టిపేట ఎంఈవో శైలజ సూచించారు. గురువారం లక్షెట్టిపేట పట్టణంలోని క్లబ్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు బోధనా నైపుణ్యాలను పెంచుకుంటే విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించే వీలు ఉంటుందన్నారు.



## కోతుల మూకుమ్మడి దాడి

### రైతుకు తీవ్ర గాయాలు



**కుభీర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ఇంటి వాకిట్లో ఆరబోసుకున్న సోయా పంట వద్ద ఉన్న రైతుపై కోతులు మూకుమ్మడి దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని నిగ్వా గ్రామంలో చోటుచేసుకుంది. రైతు కదం గణేష్ గురువారం ఇంటి ముందు వాకిట్లో సోయా పంటను ఆరబోశాడు. సాయంత్రం ఐదు గంటలకి వాటిని ఒక దగ్గరికి చేర్చే క్రమంలో ఎనిమిది నుంచి పది కోతులు ఆయనపై దాడి చేశాయి. అరుపులు, కేకలు వేసినా ఆయనను కిందపడేసి తీవ్రంగా గాయపరిచాయి. స్థానికులు గమనించి కర్రలతో తరమివేయగా కోతులు అక్కడి నుంచి పారిపోయాయి. వీపు వెనుక భాగంలో తీవ్రగాయం కావడంతో భైంసాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గత కొన్నేళ్లుగా కోతులు చిన్నపిల్లలు, మహిళలు, యువకులపై గాయపరిచినప్పటికీ అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. గతంలో రెండు సార్లు అటవీశాఖ అధికారులు గ్రామానికి చేరుకుని కోతులను బోనులో బంధించి కోతుల పునరావాస కేంద్రానికి తరలించారు. రెండేళ్లుగా గ్రామస్తులు పలుమార్లు ఆ శాఖ అధికారులకు విన్నవిస్తున్నప్పటికీ పట్టించుకో వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన బాధితుడికి నష్టపరిహారం అందించి కోతులను పునరావాస కేంద్రానికి తరలించాలని డిమాండ్ చేశారు.







# ప్రకృతి రమణీయం.. ఆధ్యాత్మిక శోభితం

- అమ్మ కొలువుకు వేళాయె
- నేడే అడెల్లి మహాపోచమ్మ ప్రాణప్రతిష్ఠ
- వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు
- భారీగా తరలిరానున్న భక్తులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు

**సారంగాపూర్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ప్రజల నమ్మకమే అమ్మగా వెలసిన అడెల్లి పోచమ్మ తన కొత్త ఆలయంలో, కొత్త రూపులో కొలువుదీరే వేళయింది. ఐదు రోజులపాటు నిత్యహెూమాలు, ప్రత్యేక పూజల అనంతరం శుక్రవారం వేకువజామున ప్రాణప్ర తిష్టాపనోత్సవం నిర్వహించనున్నారు. ఉదయం 4 గంటలకు నిత్యనిధి, యంత్ర విగ్రహ ప్రాణప్రతిష్ఠ, మహా నివేదన, పూర్ణాహుతి, కుంభాభిషే కం, సహస్ర కలశాభిషేకం, ప్రథమపూజ, హారతి, మంత్రపుష్పం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వేదపండితులు చంద్రశేఖరశర్మ తెలిపారు. బ్రహ్మాండంగా నిర్మించిన కొత్త కోవెలలో కొలువుదీరే అమ్మవారిని దర్శించుకునేందుకు భారీగా భక్తులు తరలిరానున్నారు. కొమ్మల కింద నుంచి కోవెల దాకా.. నిర్మల్ జిల్లా సారంగపూర్ మండలం అడెల్లి గ్రామశివారు అటవీ ప్రాంతంలో వందల ఏళ్ల క్రితం పచ్చని చెట్లకింద పరశురాముడు నిర్మించిన గద్దెపై పోచమ్మతల్లి వెలిసింది. ప్రకృతినే ఆలయంగా మలచుకున్న ఆ తల్లికి మొదట్లో కొమ్మలు, ఆకులతో వేసిన గుడిసెలో పూజలు చేసేవారు. అడెల్లి, సారంగపూర్ సహా చుట్టుపక్కల ఎన్నో ఊళ్ల నుంచి కుటుంబమంతా కలిసి ఎడ్లబండ్లు, చెకడలు కట్టుకుని వాగులు, వంకలు దాటుకుంటూ వచ్చి పోచమ్మకు మొక్కులు తీర్చుకునేవారు. కాలక్రమంలో మట్టిగోడలు, కూనలతో గుడికట్టారు. ఆపై సిమెంట్‌తో ఆలయాన్ని నిర్మించారు. దశాబ్దాల తర్వాత ఇప్పుడు కృష్ణశిలలతో ప్రాచీనశైలిలో నిర్మించిన కోవెలలో మహాపోచమ్మ కొలువుదీరనుంది. అడెల్లితో పాటు మండలంలోని అన్నిగ్రామాల ప్రజలు పోచమ్మ పేరిట మాలధారణ చేసి సేవలందిస్తున్నారు. వేదబ్రాహ్మణులు నిత్య పూజలు, నిత్య చండీహెూమం నిర్వహిస్తున్నారు. రెండేళ్ల క్రితం కృష్ణశిలలతో చేపట్టిన నూతన ఆలయంలో శుక్రవారం పోచమ్మ వేదమంత్రోచ్ఛరణల మధ్య కొత్తరూపులో కొలువుదీరనుంది. పొద్దున్నే నిత్య విధి, యంత్ర విగ్రహ ప్రాణప్రతిష్ఠ, మ హా నివే దన, పూర్ణహుతి, కుంభాభిషేకం, సహ స్ర కల శాభిషేకం, ప్రథమపూజ, హారతి మంత్రపుష్పం ఆశీర్వచన పూజలు నిర్వహించనున్నారు. అడెల్లి పోచమ్మ నూతన ఆలయ ప్రారంభోత్సవం, అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్టాపనోత్స వానికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు, హాజరుకానున్నట్లు దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ నవీన్ కుమార్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు రాక ఖరారు కాలేదు. అమ్మవారి దర్శనానికి తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి అడెల్లికి భక్తులు తరలివస్తు న్నారు. మూడురాష్ట్రాల సరిహద్దులకు దగ్గ రగా ఉండటం, తరతరాలుగా అమ్మను నమ్ముకున్న కుటుంబాలు ఉండటం, మహి మాన్వితమైన అమ్మవారిగా పేరుండటం ఇవన్నీ అడెల్లి ప్రాశస్త్యాన్ని విస్తరిస్తూనే ఉన్నాయి. ఈమధ్య మధ్యప్రదేశ్, ఉత్తరప్ర దేశ్ వంటి దూరప్రాంతాల నుంచీ భక్తులు అడెల్లికి రావడం గమనార్హం. మహారాష్ట్ర లోని మహెూర్, తుల్జాపూర్ వంటి పుణ్యక్షే త్రాల నుంచి ఇక్కడి దాకా భక్తులు కాలినడకన వస్తుండటం విశేషం. ప్రస్తుతం అమ్మ వారి పునఃప్రతిష్ఠాపనోత్సవాలకూ ఎక్కడె క్కడి నుంచో భక్తులు తరలివస్తున్నారు.

**ఇలా చేరుకోవచ్చు...**
హైదరాబాద్ నుంచి 210 కిలోమీటర్ల దూరంలో నిర్మల్ జిల్లా కేంద్రం ఉంటుంది. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో 20 కిలోమీటర్లు వెళితే సహ్యాద్రి పర్వతాల దిగువన ఉన్న పోచమ్మ సందర్శించవచ్చు. మహారాష్ట్ర, ఒడిశా, చత్తీస్గఢ్ తదితర ప్రాంతాల నుంచి రావడానికి అదిలాబాద్, బాసర, మహారాష్ట్రలోని ఇస్లాంపూర్ వరకూ రైలు సౌకర్యం ఉంది. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా ఈ ఆలయానికి చేరుకోవచ్చు. ఆలయ పరిసరాల్లో విద్యుత్తు, తాగునీరు, వైద్య సదుపాయాలు ఉండేట్లు చర్యలు చేపట్టారు. భక్తుల రవాణా కోసం బైంసా, నిర్మల్, అదిలాబాద్ డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని ఆలయ నిర్వాహకులు డిపో మేనేజర్లకు విజ్ఞప్తి చేశారు. ఏఎస్పీ రాజేశ్ మీనా పర్యవేక్షణలో నిర్మల్ గ్రామీణ సీఐ కృష్ణ, సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ సిబ్బందితో బందోబస్తుకు సన్నద్ధమవుతున్నారు.







# కరివేపాకు తింటే ఎంతో ఆరోగ్యం



కరివేపాకు, సుగంధభరితమైన ఆకుకూర, భారతీయ వంటకాలలో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది ఆహారానికి రుచిని ఇవ్వడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను

- జుట్టు రాలడానికి ఇది అద్భుత నివారణ

కూడా కలిగి ఉంది. కరివేపాకులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కరివేపాకు నీటిని ఖాళీ కడుపుతో తాగడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి..

**జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది :**
ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కరివేపాకులో జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపించే గుణాలు ఉన్నాయి. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, వికారం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. కరివేపాకులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడానికి , ప్రేగు కదలికలను మెరుగుపరచడానికి సహాయపడుతుంది.

**శరీరాన్ని డీటాక్సిఫై చేస్తుంది :**
కరివేపాకు నీరు సహజమైన డీటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగించడానికి సహాయపడుతుంది , రక్తాన్ని శుద్ధి చేస్తుంది. కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడతాయి. శరీరాన్ని డీటాక్సిఫై చేయడం వల్ల చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది :**
కరివేపాకు నీరు జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి, జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. కరివేపాకులో జుట్టు పెరుగుదలకు అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు కుదుళ్లను బలపరుస్తుంది, జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. కరివేపాకు నీరు తెల్ల జుట్టును నివారించడానికి కూడా సహాయపడుతుంది.








# క్రీడలతో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం మెరుగు

- చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీల ప్రారంభం

**సోన్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
క్రీడల ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సోన్ మండలంలోని లెఫ్ట్ పోచంపాడు గ్రామంలోని, తెలంగాణ బాలికల సాంఘిక సంక్షేమ విద్యాసంస్థలో 11వ రాష్ట్ర జోనల్ లెవెల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025- 26 క్రీడా పోటీల కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జోన్ పరిధిలో నాలుగు జిల్లాలకు చెందిన 1190 మంది విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో పాల్గొనబోతున్నారని తెలిపారు. క్రీడా స్ఫూర్తిని నిలబెడుతూ, ఆటల పోటీల్లో పాల్గొనాలని సూచించారు. జీవితంలో గెలుపోటములు సహజమని, ఓడినవారు నిరాశ చెందకుండా గెలుపు కోసం మళ్లీ ప్రయత్నిస్తూ, గెలుపొందిన వారు మరింత మంచి ఫలితాలు సాధించేలా పట్టుదలతో కృషి చేయాలన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని వివరించారు. బాలికలు, బాలురితో సమానంగా విద్యార్థి దశ నుంచే క్రీడలను జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. క్రీడల వల్ల శారీరక మానసిక ప్రశాంతత కలుగుతుందని చెప్పారు. ప్రస్తుత సమాజంలో బాలికలు అన్ని రంగాలలో పైచేయి సాధిస్తున్నారని తెలిపారు. ఇటీవలి మహిళా క్రికెట్ ప్రపంచ కప్ విజేతగా భారత దేశ మహిళా జట్టు నిలవడం ఉదహరిస్తూ, బాలికలు క్రీడలను కెరీర్ గా ఎంచుకోవాలని సూచించారు. క్రీడల అభివృద్ధికి పాంశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని, ఈ అవకాశాలను చక్కగా వినియోగించుకుంటూ క్రీడల్లో పాలుపంచుకోవాలని తెలిపారు. క్రీడల్లో భాగస్వామ్యం అవ్వడం ద్వారా పొందిన ధ్రువీకరణ పత్రాల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సులువు అవుతుందని చెప్పారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో చదువును ఆపవద్దని, ఉన్నత చదువులు చదివిన వారికి ఎన్నో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ విషయాలు విద్యార్థులకు తెలియజేసేలా పాఠశాలల్లో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీలలో పాల్గొనబోయే విద్యార్థులకు, కార్యక్రమ నిర్వాహకులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, క్రీడల్లో పాల్గొనబోయే విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఆటలు ఆడాలని తెలిపారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని వివరించారు. గతంతో పోలిస్తే క్రీడల్లో బాలికల భాగస్వామ్యం పెరిగిందని తెలిపారు. సీఎం కప్ పోటీలలో బాలికలు అధిక సంఖ్యలో పాల్గొని, గతంలో ఎన్నడూ లేని విధంగా పతకాలు సాధించాలని గుర్తుచేశారు. అంతకుముందు క్రీడ పోటీల్లో పాల్గొనబోయే వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు, ఎన్‌సిసి, కవాతును నిర్వహించారు. జాతీయ జెండా, కార్యక్రమ జెండాలను కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. నిర్వాహకులు కలెక్టర్ అధికారులకు జ్ఞాపికలను అందజేశారు. తర్వాత తొలి రోజు నిర్వహిస్తున్న క్రీడలలో పాల్గొంటున్న విద్యార్థులను పరిచయం, చేసుకొని వాలీబాల్ ఆడటం ద్వారా క్రీడా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. డీఈవో భోజన్న, డిఐఈఓ పరశురాం, డివైస్ఓ శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్ మల్లేష్ పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు అరికట్టేందుకు పటిష్ట చర్యలు

- బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం
- ఆదిలాబాద్ జిల్లా శిక్షణ కలెక్టర్ సలోని చాబ్ర






**ఆదిలాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
బాల్య వివాహ రహిత తెలంగాణ సాధనలో భాగంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నెల రోజులపాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు జిల్లాలో ప్రారంభమయ్యాయి. బేటి బచావో- బేటి పాడావో కార్యక్రమం భాగంగా గురువారం స్థానిక ఖుర్షాపూర్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శిక్షణ కలెక్టర్ సలోని చాబ్ర మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నారి యొక్క శారీరక, మానసిక ఎదుగుదలకు బాల్య వివాహం పెద్ద అడ్డంకిగా మారుతుందని, తక్కువ వయసులో వివాహం వల్ల విద్యా అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని విద్యార్థులకు వివరించారు. బాల్య వివాహం చట్టరిత్యా నేరమని, దీన్ని అరికట్టడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థాయి కమిటీలు బాల్య వివాహాల నివారణలో కీలకపాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలు తమ పరిధిలోని డ్రాప్‌అవుట్ విద్యార్థులను గుర్తించి, తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి విద్యలోకి తీసుకురావడం అత్యంత అవసరమని తెలిపారు. ఏదైనా బాల్య వివాహం సమాచారం తెలిసిన వెంటనే బాలల రక్షణ కోసం 1098, మహిళల భద్రత కోసం 181, అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్లను సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు చదువులో రాణించి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలో అవగాహన కల్పించే బాధ్యత కూడా విద్యార్థులదే అని ప్రోత్సహించారు. అధికారులు, విద్యార్థులతో కలిసి ఆమె బాల్య వివాహ రహిత తెలంగాణ ప్రతిజ్ఞ చేశారు. జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ప్రధానోపాధ్యాయులు సాజీల బేగం, అధికారులు యశోద, రాజేంద్ర ప్రసాద్, సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ లావణ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# ఏసీబీ వలలో సివిల్ సప్లయ్ అధికారి

**రోడ్డుపై రూ.75వేల లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**లంచం అడిగితే ఏసీబీని ఆశ్రయించాలి : ఏసీబీ డీఎస్పీ మధు**

**ఆసిఫాబాద్, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓ అధికారి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు చిక్కాడు. గురువారం రాత్రి పౌర సరఫరాల శాఖ మేనేజర్ నర్సింగరావు రూ. 75వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆదిలాబాద్ ఏసీబీ డీఎస్పీ మధు తెలిపిన వివరాల ప్రకారం.. దహేగాంకు చెందిన సందీప్ వాసవి మోడ్రన్ రైస్ మిల్లుకు ప్రభుత్వం ఇచ్చిన వడ్లను మిల్లులో పీడీఎస్ బియ్యంగా మార్చి గోదామ్ కి తరలించేందుకు నాణ్యత లోపం ఎన్వోసీ ఇవ్వాలని జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ నర్సింగరావును రైస్ మిల్లు యజమాని కోరాడు. అయితే రూ. 25వేలు చొప్పున మూడు లారీలకు రూ75వేలు మొత్తం లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీనీ ఆశ్రయించాడు. గురువారం రెబ్బెన మంచిర్యాల రోడ్డుపై లంచం తీసుకుంటుండగా వెంబడించి నర్సింగరావుతో పాటు టెక్నికల్ అసిస్టెంట్ మణికంఠలను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకొని విచారించగా.. 16లారీలకు లంచంతీసుకున్నట్టు తెలిపారు. అధికారులు ఎవరైనా లంచం అడిగితే ఏసీబీ అధికారులను ఆశ్రయించాలని ఆయన కోరారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**ఆడిషనల్ డీఎంహెచ్ఓ మనోహర్**



**ఇంద్రవెల్లి, నవంబర్ 6 (ప్రభాత సమాచారం)**
మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ కుడిమేత మనోహర్ పేర్కొన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ రికార్డులతో పాటు పలు రిజీస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆడీషనల్ డీఎంహెచ్ఓ మనోహర్ మాట్లాడారు... ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు ప్రతి వారం చెకప్ చేస్తూ ఉండాలని, రక్తహీనత కలిగిన గర్భిణీ స్త్రీలను గుర్తించి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అన్ని వేళల ప్రజలకు డాక్టర్లు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్యులు పూజిత, వసంత రావు, హెచ్ఈఓ నాందేవ్, హెల్త్ సూపర్వైజర్ పవార్ సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.